## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్ తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3

సంచిక 9

వార్షిక చందా 300/-రూ॥

www.akhbarbadrqadian.in

01 మార్చి 2018, 12 జమాది ఉస్సాని 1439 హి.ఖ, 01 అమాన్ 1397, హి.శ,


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

لَا تَعْبُدُوْنَ اِلَّا اللّٰہَ
وَبِالْوَالِدَیْنِ اِحْسَانًا
وَّذِی الْقُرْبٰی
وَالْیَتٰمٰی وَالْمَسٰکِیْنِ

“అల్లాహ్‌ను తప్ప మరెవరిని ఆరాధించరాదని, తల్లిదండ్రుల పట్ల, నిరుపేదల పట్ల, అనాథల పట్ల దయతో ప్రవర్తింపుడు.”

(అల్ బఖరహ్ :84)

**ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును.**
**ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు.**

فرزند دلبند گرامی ارجمند مَظْهَرُ الْاَوَّلِ وَالْاٰخِرِ۔ مَظْهَرُ الْحَقِّ وَ الْعُلَاءِ كَاَنَّ اللّٰهَ نَزَلَ مِنَ السَّمَاءِ

**భవిష్యవాణి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహ్.**

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఫిబ్రవరి 20, 1886 నాడు ఒక కర పత్రమును ప్రచురింపజేసిరి. అందులో “ముస్లిహ్ మౌవూద్” ను గూర్చి ఒక వైభవోపేతమైన భవిష్యవాణిని ఇట్లు ప్రస్తావించిరి.

“ సర్వాధికారి, గౌరవోపేతుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ (جَلَّ شَانُہٗ وَعَزَّ اِسْمُہٗ) తన సువార్తవాణి ద్వార నన్ను ఇట్లు సంభోదించెను. నీవు నన్ను యాచించిన విధముగానే నేను నీకొక కరుణా ప్రపూర్ణ సంకేతమును ఇచ్చెదను. కనుక నేను నీ విన్నపములన్నింటిని ఆలకించితిని, నీ దుఆలన్నింటిని నా కరుణా స్వభావంతో ఆమోదించితిని, నీ ఈ ప్రయాణం (అనగా హోషియార్‌పూర్ మరియు లుధియానా ప్రయాణము) ను నీ కొరకు శుభకరముగా చేసితిని. కనుక ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును. ఓ విజేయుడా, నీకు శాంతి చేకూరుగాకా!. అల్లాహ్ ఇట్లు తెలిపెను. జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయటపడుదురు. తద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఫలితముగా సత్యము తన శుభములన్నింటితో వెలుగొందును, అసత్యం తన సర్వ అశుభములతో పరుగిడును. ప్రజలు నేనే సర్వాధికారుడినని, కోరినది చేయగల సమర్థుడనని గ్రహించెదరు. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్మదురు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూసు వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. అపరాదుల దారి బహిర్గతమగును. కనుక నేను నీకు ఒక శుభవార్తనిచ్చుచున్నాను. ముఖవర్చస్సు, పవిత్రత గల ఒక బాలుడిని నీకు ప్రసాదించెదను. ఒక మేధో మధస్సు గల సేవకుడు (బాలుడు) నీకివ్వబడును. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జనించును. అతి సుందరుడు, పావనుడైన బాలుడు మీ అతిథిగా వచ్చును. అతని నామము అన్మవాయిల్, బషీర్ అని గలదు. అతనికి పరిశుద్ధ ఆత్మనివ్వబడును. అతడు మలిన రహితుడు. అతడు దైవ తేజస్సు గలవాడు. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు. అతనికి తోడుగా అనుగ్రహం ఉండును. అతని రాకతోనే అది వచ్చును. అతడు ఆడంబరుడై, వైభవోపేతుడై, సుసంపన్నుడై ఉండును. అతడు ప్రపంచమునకు వచ్చి తన ప్రాణదాత నైజము, పరిశుద్ధాత్మ శుభములతో అనేకులకు రోగముల నుండి స్వస్థత కల్పించును. అతడు దైవోచ్ఛరుణుడు. ఎందుకనగా దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్చ వచనముగా పంపెను. అతడు చాలా మేధావుడు, వివేకవంతుడు. హృదయ గంభీరుడై, అంతర్గత, బహిర్గత విద్యల ప్రావీణ్యుడై ఉండును. అతడు మూడును నాలుగు చేయును. (దీని అర్థం తెలియలేదు) సోమవారము అతి శుభప్రదమైన సోమవారమగును. مَظْهَرُ الْاَوَّلِ وَالْاٰخِرِ مَظْهَرُ الْحَقِّ وَ الْعُلَاءِ كَاَنَّ اللّٰهَ نَزَلَ مِنَ السَّمَاءِ అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును. ప్రకాశం వెదజల్లును. అల్లాహ్ తన సమ్మతమైన సువాసనతో అతనికి పరిపూర్ణతను నొసంగెను. మేము అతనిలో మా ఆత్మను వేయుదుము. దేవుని అండ అతనికి ఎల్లప్పుడు ఉండును. అతడు త్వరత్వరగా పెరుగును. బందీల విమోచనమునకు అతడు కారకుడగును. అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును. (وَکَانَ اَمْرًا مَّقْضِیًّا) అప్పుడు తమ ఆత్మ బింధువు ఆకాశము వైపుకు తీసుకోబడును.

**(మజ్మూఆ ఇష్తిహారాత్ సంపుటి 1, పుట 100)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:- (7వ భాగం)

### వ్యాసం: దైవ మార్గములో ఖర్చు చేయడం.

వ్యాసకర్త: **మౌలాన అతావుల్ ముజీబ్ రాషిద్**

(ఇమాం మస్జిద్ ఫజల్ లండన్)

(గత సంచిక తరువాత)

అత్యంత ఆపద, కష్టాలు ఎదురైన సమయంలో కూడ తమ నిత్యవసరాలను కూడ త్యాగం చేస్తూ దైవమార్గంలో ఖర్చుచేయుటకు సిద్ధపడడం సాధారణమైన విషయం కాదు. ఇలాంటి అసంఖ్యాకమైన ఉదాహరణలను అహ్మదియ్య చరిత్రలో అనేక చోట్ల లభించును. హజ్రత్ ఖాజి ముహమ్మద్ యూసుఫ్ (ర) పేషావర్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో చోటు చేసుకున్న ఒక ఘటనను ఇలా తెల్పిరి. " వజీరాబాద్‌కు చెందిన షేక్ వంశీయులలో ఒక నవ యువకుడు మరణించెను. వారి తండ్రి సమాధి ఖర్చులకోసం రెండు వందలు సేకరించుకొనెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్రమునకు కావలసిన ఖర్చు కోసం ప్రకటణ చేసిరి. వారికి కూడ ఒక లేఖ అందింది. వారు వెంటనే డబ్బు పంపుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఇట్లు వ్రాసిరి. నా యువపుత్రరత్నం ప్లేగ్ వ్యాధి సోకడం వలన మృతి చెందెను. అతని సమాధి ఖర్చుల కోసం రెండు వందల రూపాయలను నేను జమా చేసినాను. వాటిని మీ సేవలో పంపుచున్నాను. నా కుమారుడిని అతని దుస్తువులలోనే సమాధి చేయుచున్నాను. "

(రిసాల జహూర్-ఏ- అహ్మద్ పుట 70-71 ప్రచురణ 30 జనవరి 1955)

ఏ వ్యక్తికైన వారి జీవితంలోనే ఇకపై మీరు చందా చెల్లించవలసిన అవసరం లేదని తెల్పు సందర్భము ఎదరవడం సాధ్యమేనా?. సాధారణముగా ఇది సాధ్యము కాదని అందరికి తెలుసు. ఎందుకనగా జమాఅత్ అవసరాలు, ప్రణాళికలు రోజురోజుకు పెరిగిపోతూనే ఉంటాయి. కాని వాస్తవమేమనగా, జమాఅత్ చరిత్రలో ఒక ఇలాంటి సందర్భము ఎదురైన వ్యక్తి మనకు కనిపించును. అది కూడ అతని అసాధారణ, అమితమైన, నిస్వార్థ త్యాగాలను చూసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారితో ఇకపై మీరు చందా చెల్లించవలసిన అవసరం లేదని తెల్పిరి. ఈ సజ్జనులు హజ్రత్ డా॥ ఖలీఫ రషీదొద్దిన్ (ర) గారు. వీరిని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఇలా తెల్పిరి. వారి ధన త్యాగములు ఎంతటి స్థాయికి చేరినవనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారికి ఇకపై మీరు ధనత్యాగము చేయవలసిన అవసరం లేదని ప్రశంస పత్రమును కూడ అందించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిపై గుర్దాస్‌పూర్ వ్యాజ్యం కొనసాగుచున్న కాలము నాకు బాగా గుర్తున్నది. ఆ సమయంలో డబ్బుల అవసరం చాలా ఉండెను. ఖర్చులు పెరుగుచున్నందున హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రకటించిరి. సత్రము రెండు ప్రాంతాలలో కొనసాగుచున్నది. ఒకటి ఖాదియాన్‌లో మరొకటి గుర్దాస్‌పూర్‌లో. ఇవియే కాకుండా కోర్టు ఖర్చులు కూడ గలవు. కావున మిత్రులు చందాల వైపు శ్రద్ధచూపుమని ప్రోత్సహించిరి. ఆ ప్రోత్సహం డాక్టర్ ఖలీఫ రషీదొద్దిన్ (ర) గారి వరకు కూడ చేరింది. దైవికముగా వారికి ఆ రోజే 450 రూపాయలు వేతనముగా అందినది. వెంటనే వారు వేతనం మొత్తమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సేవలో పంపిరి. ఒక మిత్రుడు కొంత ఇంటి ఖర్చుల కోసం తీసుకొనుమని సలహా ఇవ్వగా, వారు " దేవుని అవతారుడు దైవ మార్గంలో ధనత్యాగము చేయుమని ఆదేశిస్తున్నప్పుడు ఎవరి కోసం నిలువచేయాలి. " అని సమాధానం ఇచ్చిరి. మొత్తానికి డా॥ గారు దైవ మార్గంలో ఖర్చు చేయు విషయంలో చాలా ముందుండేవారు. అందుకని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిని నిలువరించదలచిరి. ఇకపై మీరు ధన త్యాగము చేయవలసిన అవసరం లేదని వారిని ఒప్పించవలసి వచ్చింది.

(అల్ ఫజల్ దిన పత్రిక, జనవరి 11, 1927.)

పురుషుల ధన త్యాగాల ప్రస్తావన కొనసాగుచున్నది. వాస్తవమేమనగా జమాఅత్ మహిళలు కూడ ధన త్యాగములో పురుషులతో సమానంగా, కొన్ని సందర్భాలలో పురుషులను అధిగమించి కూడ త్యాగాలు చేసిన సందర్భాలు కలవు. మస్జిద్ నిర్మాణంలో పురుషులు వారి జేబులను ఖాళి చేసినట్లుగా, వారి నెలసరి జీతాలను మూసిన కవర్‌లో చందాలుగా చెల్లించినట్లుగా అంతటి విలువైన ఆభరణాలకు వారి దృష్టిలో ఏ మాత్రం విలువలేనట్లుగా మహిళలు కూడ వారి ఆభరణాలను, నగలను అంతే అభిమానంతో చందాగా చెల్లించిరి. తమ వివాహ ఆభరణాలు గల డబ్బాలను కూడ ఖలీఫా గారి పాదాల సన్నిదిలో సమర్పించిరి.

నేను నా కన్నులతో వీక్షించిన దృష్యాలకు సాక్షం నిలుస్తున్నా. మాన్‌చష్టర్‌లో బైతుల్ ఫుతూహ్ లండన్ విషయంలో ప్రకటణ చేయగా, ప్రేక్షకులలో ఉన్న ఒక నవయువకుడు లేచి ముందుకు వచ్చెను. అతని చేతిలో ఒక కవర్ ఉంది. ఆ కవర్‌ను అతడు అందిస్తూ కొద్ది క్షణాల క్రితమే నాకు గత మాసపు జీతం లభించింది. నేను ఆ కవర్‌ను తెరచి చూడలేదు. మస్జిద్‌ను గూర్చి ప్రకటణ విన్నాను. కావున ఈ మూసి ఉన్న కవర్‌ను అలాగే మీకు అందిస్తున్నాను అని తెల్పిరి.

అదే సమావేశంలో గల మరొక నవయువకుని స్ఫూర్తి కూడ మరచిపోలేనిది. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నిచ్చెదనను నానుడికి అద్భుత ఉదాహరణ. ప్రకటణను విన్న తరువాత వేదికపైకి చేరుకొని ఒక కవర్‌ను అందిస్తూ ఇలా తెల్పిరి. కొన్ని రోజుల తరువాత నా వివాహం జరుగబోవుచున్నది. వలీమా కోసం 500 పౌండ్లను దాచుకున్నాను. దేవుని గృహము నిర్మించాలన్న ప్రకటణను విన్న తరువాత వలీమా ఏర్పాట్లు అల్లాహ్ తాలా ఏదో విధముగా చేయును, ధార్మిక సేవను పొందు భాగ్యమును చేజార్చుకోవద్దనే ఆలోచన తట్టింది. నా తరుపున ఈ మొత్తాన్ని మస్జిద్ నిర్మాణం కోసం స్వీకరించండి అని విన్నవించిరి.

అదే సమావేశానికి చెందిన మరొక అద్భుత విశ్వాసభరిత సన్నివేశం కూడ గలదు. మస్జిద్ నిర్మాణం కోసం చేసిన శుభప్రదమైన ప్రోత్సాహ సందర్భముగా వాగ్దానాల పట్టికను చూడగా, అందరి కన్న ఎక్కువగా ఒక మహిళ వాగ్దానం చేయడం కనిపించింది. నేను నా ఉపన్యాసంలో ఆ మహిళ పేరును ప్రస్తావిస్తూ, పురుషులకు శ్రద్ధ కల్పించుచున్నాను. వారి పౌరుషంను మేల్కొల్పుచున్నాను. ఒక మిత్రుడు ఆ మహిళ వాగ్దానం 10,000 పౌండ్లకు పోటిగా 15,000 పౌండ్ల వాగ్దానం చేసెను. ఇంతలోనే ఆ మహిళ నుండి ఒక చిట్టి వచ్చింది. అందులో వారు తమ వాగ్దానమును 20,000 పౌండ్లకు పెంచమని కోరడం జరిగింది. ఈ విషయాన్ని నేను ప్రస్తావించగా ఆ మిత్రుడు వెంటనే తన వాగ్దానంను 21,000 పౌండ్లకు పెంచమని తెలుపెను. విశ్వాసుల పరుగుపందెంలో ఇదొక విశ్వాసపూరిత దృశ్యం. ఇప్పుడు ఏమి జరుగబోతుందో చూద్దామని అందరు ఎదురు చూడసాగిరి. ఇంతలోనే ఆ మహిళ నుండి మరొక సందేశం అందినది. ఆ సందేశం పురుషులందరిని కట్టిపడేసింది. వారు ఇలా సందేశం పంపిరి. ఇలా వాగ్దానాలను పెంచుకుంటూ పోవడం సరైన పద్దతి కాదు. చివరిగా నా వాగ్దానమేమనగా, మస్జిద్ నిర్మాణం కోసం జమాఅత్ సభ్యులందరిలో ఎవరు ఎక్కువ చందా చెల్లించు వాగ్దానము చేయుదురో వారి కన్న ఒక వెయ్యి పౌండ్లను నేను అధికముగా చెల్లించెదనని వాగ్దానం చేయుచున్నాను. సత్కార్యములలో ఇలాంటి పోటాపోటిని చూపించిన ఆ అహ్మది మహిళ ఉదాహరణ ఎంతటి భాగ్యవంతమో!.

గౌ॥ కరీం బీబీ గారు భర్త గౌ॥ మున్షి ఇమామొద్దిన్ గారు నెలకొల్పిన ఉదాహరణ కూడ అబ్బురపరుస్తుంది. వారు ఆర్థికముగా చాలా ఇబ్బందులలో ఉన్నా కూడ, వారు ఎల్లప్పుడు దైవ మార్గంలో ఎలా ఖర్చు చేయాలని మార్గాలను అన్వేషించే వారు. ధన త్యాగం చేయు అవకాశం ఎప్పుడు దొరుకుతుందని ఎదురు చూసేవారు. అందరి కన్న ముందు వారే సిద్ధముగా ఉన్నానని తెలుపేవారు. వారి అసాధారణమైన త్యాగ స్ఫూర్తి ఈ ఘటన ద్వారా బహిర్గతమవుతుంది. వారు వసియ్యత్ నిబంధనల మేరకు చెల్లించిన తరువాత స్థిరాస్తి భాగంలో చెల్లించవలసిన మొత్తం నగదును కూడ చెల్లించిరి. కాని పొరపాటున ఆ మొత్తం నగదును ఇతర ఖాతాలో జమ చేయడం జరిగింది. చాలా కాలం తరువాత ఆ పొరపాటు వెలుగులోకి వచ్చింది. ఆ పొరపాటు జరిగిన కాగితాలను సరిచేయడం సులభతరమే అయినా కూడ ఆ వస్వాభినం గల మహిళ ఇతర ఖాతలో జమ అయిన నగదును తీసి మరల వసియ్యత్ ఖాతో జమా చేయడం ఇష్టం లేక స్థిరాస్తి భాగాంలో చెల్లించవలసిన మొత్తం నగదును మరొకసారి చెల్లించి, తమ లెక్కలనన్నింటిని సరిచేసుకొనిరి.

(అస్‌హాబె అహ్మద్ సంపుటి 1, పుట 162)

**(రాబోవు సంచికలో)**

# జుమా ప్రసంగము

వ్యాకులతతో రోధించుచు వినయముతో అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లినచో, అతనికి ప్రార్థన చేసినచో అల్లాహ్ తఆలా ప్రార్థనలను వినునని అల్లాహ్ తఆలా కృపానుసారము మన అహ్మదీయులలోని చిన్నలకు, పెద్దలందరికి తెలుసు. కొన్ని దుఆల ఆమోదిత సంఘటనలు ఇతరులను కూడ ఆశ్చర్యములో ముంచెత్తును. కొన్ని సందర్భాలలో మేము నిరాశ పొందినను, నలువైపుల నుండి నిరాశ ఎదురైనను ఆ సమయంలో కేవలం అల్లాహ్ ఆస్థానంలో మోకరిల్లగా అతడు మాపై కరుణించాడని, ఫలితముగా మా విశ్వాసాలు పటిష్టమైయ్యాయని అనేకులు ఈ విషయాలను గూర్చి నాకు లేఖలు వ్రాస్తుంటారు.

కొన్ని చోట్ల వర్షము కురవడం అల్లాహ్ తఆలా సహాయము, ఆమోదమునకు సంకేతము కాగా మరి కొన్ని చోట్ల వర్షము ఆగిపోవడం దుఆ ఆమోదమునకు సంకేతముగా నిలిచినది. ఇతరులు ఇస్లాంను స్వీకరించినా స్వీకరించకపోయినా ఇస్లాం దేవుడు దుఆలను ఆమోదించునని అంగీకరింతురు.

దుఆ చేసిన తరువాత వర్షము ఆగిపోయింది. ఫలితముగా మన ముఅల్లిమ్ విశ్వాసము ధృడపడగా, దుఆలను ఆమోదించే దేవున్ని కూడ అక్కడి ప్రజలకు పరిచయం చేసెను. దేవుడు ఎలా కనిపించునని ప్రజలడుగుతారు. ఈ విధముగా అల్లాహ్ తాలా తన శక్తుల ప్రదర్శన ద్వారానే కనిపించును. వర్షము వలన వెళ్ళిపోయే వారు కూడ అల్లాహ్ తఆలా కృపను తిలకించి కూర్చొవడమే గాక నిజమైన ఇస్లాం అనగా అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

మొత్తానికి ఈ సంఘటన ద్వారా అక్కడి దొంగలకు కూడ దేవుని భయం ఉన్నదనే విషయం అర్థమవుతుంది. దేవుని పేరు చెప్పినచో భయం కల్గును. కాని పాకిస్తాన్ ముల్లాల హృదయాలలో ఏమాత్రం దైవభీతి లేదు. దేవుని పేరు చెప్పి అతని ఆదేశాలకు భిన్నముగా నడుచుకుంటారు. వీరే జాతి ప్రజలలో విభేధాలు సృష్టిస్తున్నారు. అల్లాహ్ తాలా ముస్లిం సమజంపై దయచూపుగాకా!, ఆ దౌర్జన్యుల నుండి జాతికి త్వరగా విముక్తి కల్గించుగాకా!.

అల్లాహ్ తఆలా దుఆ ఆమోదము ద్వారా అహ్మదీయుల విశ్వాసములో ఏ విధముగా పటిష్టతను, ఖిలాఫత్ మీద నమ్మకము కలిగించును.

దుఆల ఆమోదింపుకు సజీవ ఉదాహరణలలో భాగస్వామి కాదలచినచో కొన్ని నియమ నిబంధనలను తప్పక పాటించవలెను. దుఆలు ఆమోదించబడలేదని కొందరు మొర పెట్టుకొందురు. వారిట్లనిరి. అందుకోసం కొన్ని నిబంధనలు గలవు. "దుఆల నియమములలో మొదటగా సత్కర్మలు చేయుచూ, విశ్వాసమును కలిగించుకొనవలెను. ఎందుకనగా తన విశ్వాసములను చక్కదిద్దుకొనని, సత్కర్మలు చేయకుండా దుఆ చేయు వ్యక్తి అల్లాహ్ తఆలాను పరీక్షించినవాడగును."

నమాజ్ తరువాత నేను రెండు పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. మొదటిది చౌధ్రి నెఅమతుల్లాహ్ సాహి గారిది. వీరు తమ పదవి విరమణ తరువాత, బహుశా అంతకు ముందే కావచ్చు తమ జీవితంను అంకితం చేసిరి. సదర్ అంజుమన్ అహ్మదియ్య పాకిస్తాన్‌లో వీరు నాజిం జాయిదాద్‌గా సేవలందించుచుండిరి. వీరు 15 జనవరి న కెనడాలో మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون .

రెండవ అంత్యక్రియ ప్రార్థన జఫ్రుల్లాహ్ ఖాన్ బటర్ కర్తా షేఖూపూర గారిది. వీరు 9 జనవరి, న మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون . వీరు జన్మతః అహ్మదీయులు. వారి తండ్రి చౌధ్రి అల్లాహ్ దత్తా గారు 1928లో అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. షేఖూపూర జిల్లాలోని తమ గ్రామము కర్తులో వీరు సదర్ జమాఅత్‌గా సేవలందించిరి. అల్లాహ్ తఆలా వారి పుణ్యములను వారి సంతానము కొనసాగించుటకు అనుగ్రహించుగాక! ఏ ఆశయంతో వారు తన కుమారుడిని అంకితం చేసారో ఆ ఆశయ సాధనకు, దానిని నెరవేర్చుటకు ప్రయత్నించు అవకాశం వారి కుమారుడికి లభించుగాకా!, అల్లాహ్ తాలా ఈ కీ॥ శే॥ వారి స్థాయిని పెంచుగాకా, వారి పట్ల దయ, కరుణతో వ్యవహరించుగాకా! ఆమీన్.

**సయ్యిద్నా అమీరుల్ మూమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 26 జనవరి 2018 (26 తబ్లీఘ్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

దుఆ (ప్రార్థన) తత్వమును తెలుపుచు ఒక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: " ఒక బాలుడు ఆకలితో అలమటించుచు పాల కొరకు అల్లరిచేస్తూ రోధించినప్పుడు తల్లి రొమ్ములో పాలు పొంగుతూ వచ్చును. బాలునికి దుఆ నామము తెలియకున్నను అతని రోధనలు పాలను ఎలా గుంజుకొచ్చెను?" మరల ఇట్లనిరి. " కొన్నిసార్లు తల్లులు పాలు ఉన్నట్లు భావించకున్నను బాలుని రోధన పాలను గుంజుకొచ్చును." వారిట్లనిరి. " మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో రోధించినపుడు ఆ రోధనలు నిష్ప్రయోజనమగునా? అలా ఎన్నడు కావు. అంధత్వం గల విద్వాంసులు, తత్వజ్ఞానులు ఏమియును చూడలేరు." మరల వారిట్లనిరి. " బాలునికి తల్లితో గల బంధమును మానవుడు గుర్తుంచుకొని దుఆ తత్వము గురించి ఆలోచించినచో అదెంతో సులభంగా అర్థమైపోవును." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 129. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

వ్యాకులతతో రోధించుచు వినయముతో అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లినచో, అతనికి ప్రార్థన చేసినచో అల్లాహ్ తఆలా ప్రార్థనలను వినునని అల్లాహ్ తఆలా కృపానుసారము మన అహ్మదీయులలోని చిన్నలకు, పెద్దలందరికి తెలుసు. కొన్ని దుఆల ఆమోదిత సంఘటనలు ఇతరులను కూడ ఆశ్చర్యములో ముంచెత్తును. కొన్ని సందర్భాలలో మేము నిరాశ పొందినను, నలువైపుల నుండి నిరాశ ఎదురైనను ఆ సమయంలో కేవలం అల్లాహ్ ఆస్థానంలో మోకరిల్లగా అతడు మాపై కరుణించాడని, ఫలితముగా మా విశ్వాసాలు పటిష్టమైయ్యాయని అనేకులు ఈ విషయాలను గూర్చి నాకు లేఖలు వ్రాస్తుంటారు. వివిధ నివేదికలలో పంపబడిన ఇటువంటి కొన్ని సంఘటనలను నేనిప్పుడు ప్రస్తావింతును.

నాజిర్ దావతె ఇలల్లాహ్ ఖాదియాన్ ఇట్లు వ్రాసిరి. హోశ్యార్‌పూర్ జిల్లా అమీర్ ఇట్లు తెలిపిరి. కొన్ని సంవత్సరములుగా వారి గ్రామము ఖుదాఅచ్చర్వాల్‌లో వర్షాలు సరిగా పడనందున గ్రామస్థులు చాలా ఆందోళన చెందుచుండిరి. ఎందుకనగా బావులలోని నీరు కూడ అడుగంటి పోవుచున్నది. అక్కడ ఉన్న హిందువులు మన ముఅల్లిమ్‌ను దుఆ చేయాలని కోరిరి. తూర్పు పంజాబ్‌లో ముఅల్లిమ్‌ను మియాఁ జీ అంటారు. అహ్మదీ ముఅల్లిమ్‌తో దుఆ చేయించినచో తప్పక వర్షము పడుననే నమ్మకం వారికి గలదు. కనుక మన ముఅల్లిమ్ మొదట వారికి ఇస్లామీ దుఆ సూత్రములను తెలిపెను. అనంతరం అల్లాహ్ తఆలా సుగుణాలను వర్ణించి దుఆ చేయించెను. అహ్మదియ్య జమాఅత్ ముఅల్లిమ్ దుఆను అల్లాహ్ తఆలా ఆమోదించెను. అల్లాహ్ తఆలా తన కృపానుసారము రెండు మూడు గంటలలోనే భారీ వర్షము కురిపించి తను దుఆలను ఆమోదించునని సాక్ష్యమిచ్చెను. ఈ సంఘటన తరువాత అల్లాహ్ తఆలా కృపవలన గ్రామస్తులందరు ప్రభావితులైరి. అహ్మదీయుల దుఆల వలన వర్షము కురిసిందని గ్రామస్థులందరు బహిరంగంగా ఒప్పుకొనిరి.

అదే విధముగా ఫిజి ద్వీపపు అమీర్ గారిట్లు వ్రాసిరి. ఫిజి ద్వీపపు

సమీపంలో త్వాలు అనే నామపు మరొక ద్వీపం గలదు. ఆ ద్వీపపు పర్యటణకు వెళ్ళక ముందు అక్కడి ముబల్లిఘ్ గారు అక్కడ చాలా కాలం నుండి వర్షాలు కురవడం లేదని తెల్పిరి. అక్కడ సమస్తము వర్షపు నీటిపైనే ఆధారపడి ఉన్నది. కావున వారు పర్యటణకు వెళ్ళుటకు ముందు అక్కడ వర్షం కురియుటకు దుఆ చేయగలరని నాకు కూడ ఒక ఉత్తరం వ్రాసిరి. మరల ఇట్లనిరి. సాయంత్రం వేళ మేము అక్కడికి చేరుకున్న తరువాత, అక్కడి ప్రజలు రోజురోజుకు నీటి మట్టం అట్టడుగు స్థాయికి పడిపోవుచున్నదని చాలా ఆవేదన వ్యక్తపర్చారు. మరల వారిట్లనిరి. నేను ఆ రోజు రాత్రి ఇషా నమాజ్‌లోని చివరి సజ్దాలో వర్షం కోసం దుఆ చేయవలెనని ముందుగానే అందరికి తెల్పినాను. ఆ విధముగా అల్లాహ్ తాలా కరుణించడం వలన ఆ రోజు రాత్రివేళలోనే వర్షం కురిసింది. ఆ తరువాత మూడు, నాలుగు సార్లు కూడ వర్షం కురిసింది. వాస్తవానికి వాతవరణ శాఖ వారు చాలా కాలం వరకు వాతవరణం పొడిగానే ఉంటుందనిని ప్రకటణలో తెలిపారు. తరువాత మేము ఎక్కడికి వెళ్ళిన ప్రజలు మీరు వచ్చిన తరువాతయే వర్షాలు కురిసాయనే విషయాన్ని గుర్తుచేసేవారు. ఈ విషయాన్ని కేథలిక్ చర్చ్‌కు చెందిన భిషప్ మరియు పౌనఫోతి జాతికి చెందిన ఒక ముఖ్య వ్యక్తి కూడ ఇది కేవలం దేవుని అనుగ్రహం మరియు మీ జమాఅత్, మీ ఖలీఫాల దుఆల వలనే అసాధారణమైన స్థాయిలో వర్షం కురిసింది అనే విషయాన్ని గుర్తుచేశారు. ఈ వర్షం కేవలం అహ్మదీయుల విశ్వాస పటిష్టతకు దోహదం కావడమే కాకుండా, అహ్మదియేతరులకు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతకు నిదర్శనంగా నిలిచింది.

కొన్ని చోట్ల వర్షము కురవడం అల్లాహ్ తఆలా సహాయము, ఆమోదమునకు సంకేతము కాగా మరి కొన్ని చోట్ల వర్షము ఆగిపోవడం దుఆ ఆమోదమునకు సంకేతముగా నిలిచినది. ఇతరులు ఇస్లాంను స్వీకరించినా స్వీకరించకపోయినా ఇస్లాం దేవుడు దుఆలను ఆమోదించునని అంగీకరింతురు.

ఆఫ్రికా దేశాలలో గనీ బసావ్ అనే ఒక దేశం గలదు. అక్కడి ముఅల్లిమ్ అబ్దుల్లాహ్ గారిట్లు వ్రాసిరి. జమాఅత్ ప్రచారము కొరకు సీన్‌చాంగ్ కాంగ్గా అనే గ్రామానికి మేము వెళ్ళియుంటిమి. ప్రజలను సమావేశపరచి అహ్మదియ్యా జమాఅత్ సందేశమందించడం ప్రారంభించితిమి. వారికి ప్రచారము చేస్తున్న సమయములో ఒక్కసారిగా భారీ వర్షము మొదలయ్యెను. వర్షపు హోరు వలన నా సందేశం వారికి సరిగా వినబడలేక పోవుచుండెను. ఇక ప్రజలు తమ తమ ఇళ్ళకు వెళ్ళిపోవుటకు సిద్ధముగా ఉన్నారనిపించుచుండెను. ప్రజలు ఆందోళన చెందుతుండిరి. వెళ్ళుటకు సిద్ధముగా ఉండిరి. అప్పుడు నేనిట్లు దుఆ చేసితిని. ఓ అల్లాహ్! వర్షము కూడ నీదే, నేను అందించుచున్న సందేశము కూడ నీదే. కాని వర్షము వలన ఈ ప్రజలు నీ సందేశము వినడకుండా లేచి వెళ్లి పోయేటట్లున్నారు. ఇంకా వారిట్లు తెలిపిరి. దుఆ చేయగానే వెంటనే వర్షము ఆగిపోయింది. అక్కడ సుమారు 150 మందికి సందేశము అందించబడెను. సందేశమందించిన తరువాత అల్లాహ్ తఆలా కృపానుసారము అక్కడున్న వారందరు బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి.

దుఆ చేసిన తరువాత వర్షము ఆగిపోయింది. ఫలితముగా మన ముఅల్లిమ్ విశ్వాసము ధృడపడగా, దుఆలను ఆమోదించే దేవున్ని కూడ అక్కడి ప్రజలకు పరిచయం చేసెను. దేవుడు ఎలా కనిపించునని ప్రజలడుగుతారు. ఈ విధముగా అల్లాహ్ తాలా తన శక్తుల ప్రదర్శన ద్వారానే కనిపించును. వర్షము వలన వెళ్ళిపోయే వారు కూడ అల్లాహ్ తఆలా కృపను తిలకించి కూర్చొవడమే గాక నిజమైన ఇస్లాం అనగా అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

అదే విధముగా బందోనిదో ముబల్లిఘ్ గారు హాఫిజ్ ముజమ్మిల్ గారిట్లు వ్రాసిరి. నేను అక్కడి లోకల్ ముఅల్లిమ్‌తోపాటు మరో ఇద్దరు యువకులతో కలసి ప్రక్కనున్న గ్రామమునకు ప్రచారనిమిత్తం వెళ్ళాను. కొంత దూరం వెళ్ళేసరికి విపరీతమైన వర్షం కురిసింది. ముందుకు వెళ్ళుటకు కష్టతరముగా ఉండెను. ఎందుకనగా అది మట్టి దారియేగాకా జారుడు నేల. అందువలన మేము ఒక చోట నిలబడి ఈ విధముగా దుఆ చేసినాము. ఓ అల్లాహ్! మేము నీ మసీహ్ సందేశమును అందించుటకు వెళ్ళుచున్నాము. అక్కడి వారికి ముందుగానే సమాచారం అందించడం జరిగింది. ప్రజలు అక్కడ వీరి రాకకోసం ఎదురు చూడసాగిరి. కావున నీవు అనుగ్రహించుము. ఫలితముగా మేము ఆ గ్రామమునకు చేరుకుంటాము. మరల వారిట్లనిరి. అల్లాహ్ తాలా వెంటనే మా దుఆలను స్వీకరించెను. అనుకోకుండా ఒక్కసారిగా వర్షం కురవడం నిలిచిపోయింది. చూడడానికి సాయంత్రం వరకు వర్షం పడేటట్లు ఉండెను. అందువలన ఆందోళన చెందుతుంటిమి. కాని అల్లాహ్ తాలా అనుగ్రహించడం వలన సమయం ప్రకారం మేము ఆ గ్రామమునకు చేరుకున్నాము. అక్కడ శిక్షణ మరియు ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

మరల వర్షం నిలవడం కోసం చేయు దుఆ విషయంను గూర్చి స్విట్జర్‌లాండ్ నుండి వహ్హాబ్ సయ్యబ్ గారు ఇట్లు వ్రాసిరి. జుఖ్‌విల్ ప్రాంతంలో మస్జిద్ నిర్మించడం కోసం జమాఅత్ అక్కడ స్థలం కొనుగోలు చేసింది. ఆ ప్రాంతంలో శాంతి స్థాపనకు గుర్తుగా మొక్కలను నాటే కార్యక్రమము చేపట్టడం జరిగింది. ఆ కార్యక్రమానికి ప్రముఖులను ఆహ్వానించారు. మొక్కలు నాటే కార్యక్రమము చేపట్లు రోజు భారి వర్షం కురుస్తుందని వాతవరణ శాఖ హెచ్చరించింది. కార్యక్రమము మొత్తం బహిరంగముగా నిర్వహిస్తున్నందున అక్కడి వారిలో ఆందోళన మొదలైనది. ఈ విషయంను గూర్చి నాకు కూడ లేఖ వ్రాసారు. ఈ విషయంపై అనేకులు చాలా లేఖలు వ్రాసారు. కార్యక్రమము చేపట్టిన రోజు ఆ ప్రాంతం చేరుకోగానే భారి వర్షం కురువడం మొదలైనది. వర్షం తగ్గే సూచనలు ఏమియు కనిపించడం లేదు. కాని దుఆల వలన అల్లాహ్ తాలా కరుణించెను. కార్యక్రమము ప్రారంభించడానికి ఒక గంట ముందు వర్షం పూర్తిగా ఆగిపోయింది. సూర్యుడు కూడ ప్రకాశించసాగెను. ఆ కార్యక్రమములో ప్రాంతీయ మేయర్ గారు కూడ పాల్గొన్నారు. వారు ఈ దృశ్యంను చూసి ఆశ్చర్యంతో మీరు మీ కార్యక్రమము కోసం వాతవరణంను కూడ అదుపులో పెట్టుకున్నారా? అని ఆశ్చర్యమును వ్యక్తపర్చెను. అందుకు మేము ప్రతి కార్యక్రమము కోసం దుఆలు చేస్తామని, మా ఖలీఫా గారికి కూడ దుఆలు చేయమని లేఖలు వ్రాస్తామని, అలా దేవుడు కరుణించునని మాకు నమ్మకం ఉంటుందని వారికి వివరించడం జరిగింది. ఈ విధముగా ఆ కార్యక్రమము విజయవంతమైనది. ఈ వార్తను అక్కడి ప్రాంతీయ వార్త పత్రికలు కూడ ప్రచురించాయి. ఫలితముగా ఆ ప్రాంత ప్రజలకు జమాఅత్ అహ్మదియ్యను గూర్చి పరిచయం ఏర్పడింది. వాస్తవానికి మనము వాతవరణమును అదుపులోకి తీసుకోలేము, అది సాధ్యము కాదు కూడ. కాని వాతవరణంపై పూర్తి ఆధినం ఉన్నటువంటి దేవుని ముందు మోకరిల్లుతాము. ఫలితముగా అతడే తన అద్భుత శక్తిని ప్రదర్శించి చూపుతాడు.

ఇప్పుడు వాతావరణములను వీడి దుఆ ఆమోదిత మరికొన్ని ఇతర సంఘటనలు గలవు, వాటిని కూడ తెలుపుతాను. మన దేవుడు వాతావరణములకు మాత్రమే దేవుడు కాదు. అతడు సర్వశక్తిమంతుడు, అన్ని రకాల దుఆలను ఆమోదించు దేవుడు. అతని లక్షణములను లెక్కించలేము. తన లక్షణముల వైభవమును అతడు చూపును.

బేనిన్ నుండి జమాఅత్ ముఅల్లిమ్ గారిట్లు తెలిపిరి. కొన్ని రోజుల క్రితం ఒక నూతన అహ్మదీ మిత్రుడు వచ్చి "మురబ్బి గారు నా భార్య ఆరోగ్యం క్షీణిస్తుంది కావున మీరు మా ఇంటికి రాగలరని" నన్ను కోరిరి. ముఅల్లిమ్ గారిట్లు తెలిపిరి. నేను నా భార్యతోపాటు వారింటికి వెళ్ళాను. ఎందుకనగా వారి భార్యకు పురిటి నొప్పులు వచ్చుచుండెను. ఆ సమయంలోనే తీవ్రమైన జ్వరము వచ్చెను. తీవ్ర జ్వరము వలన గర్భసంచి సంకోచించి ప్రసవం కావడంలేదు. మరల వారిట్లు తెల్పిరి: గతంలో కూడ ఇలాగే రెండు, మూడు సార్లు జరిగింది. తల్లి లేదా పిల్లవాడు ఇద్దరిలో ఒక్కరే ప్రాణాలతో బయటపడే పరిస్థితి ఏర్పడింది. రెండు సార్లు వారు తల్లినే బ్రతికించి, సంతానమును త్యాగము చేసిరి. ఈ సారి కూడ అదే సమస్య ఎదురైనది. వారితో ముఅల్లిమ్ గారిట్లనిరి. ఇటువంటి పరిస్థితిలో మేము చికిత్సతో పాటు దుఆ కూడ చేస్తాము, ఆ తరువాత ఖలీఫా గారికి ఉత్తరం వ్రాయుదుమని చెప్పినాను. కాని ఇప్పుడు ఖలీఫాకు ఉత్తరం వ్రాసే సమయంలేదు. ఇప్పుడు నెలకొన్న పరిస్థితులలో కేవలం దుఆ చేయడం తప్ప ఉత్తరం వ్రాసే సమయం

లేనందున మనమే దుఆ చేయుదుమని తెల్పితిని. ఆ విధముగా మేము ముందుగా అల్లాహ్ తఆలా పవిత్ర లక్షణములను, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంను మాధ్యమం చేసి దుఆ చేయడం ప్రారంభించాము. దుఆ ముగించిన తరువాత నేను ఫాతిహా అధ్యాయము చదివి నీళ్లలో ఊది ఆ స్త్రీకి త్రాగించితిని. ఈ విధముగా నేను రెండు మూడు సార్లు చేసితిని. ఊదిన నీళ్లను ఆ స్త్రీకి పంపించితిని. మూడవ సారి ఆమె భర్త వచ్చి అల్లాహ్ తఆలా నా భార్యను కాపాడడమే కాకుండా, కుమారున్ని కూడ ప్రసాదించెనని ఆనందమును వ్యక్తం చేసెను. తద్వారా అల్లాహ్ తఆలా కృపానుసారము అల్లాహ్ తఆలా ఉనికిపై, దుఆ ఆమోదము గురించి ఆ నూతన అహ్మదీ విశ్వాసము మరింత పెరిగెను. అప్పటి నుండి అతను కూడ స్వయముగా అతి సౌమ్యము, భక్తితో దుఆలు చేయడం మొదలు పెట్టెను.

అదే విధముగా ఒక వ్యాధిని గూర్చి తెల్పుచూ కెన్యా అమీర్ గారు ఇలా తెల్పిరి: కెన్యా దేశంలోని ఒక జమాఅత్ సదర్ గారు అనారోగ్యముతో బాధపడుచుండిరి. వారి పరిస్థితిని తెలుసుకోగా, రెండు ఆసుపత్రుల వారు నాకు వైద్యం చేయుటకు నిరాకరించారు. నా పరిస్థితి చాలా దీనముగా ఉన్నదని, ఏ సమయంలోనైన చెడు వార్తను వినవలసి వస్తుందని స్వయముగా వారే తెల్పిరి. వారి చర్మపు రంగు కూడ చాలా వరకు మారిపోయింది. శరీరం పూర్తిగా చల్లబడడంతో పాటు జీవచ్ఛవంలా మారింది.అందుకు మీరు అధైర్యపడవద్దు, స్వయముగా దుఆ చేయండని నేను వారికి నచ్చజెప్పాను. వారి ఆరోగ్యమును గూర్చి దుఆ చేయమని నాకు కూడ ఉత్తరం వ్రాయడం జరిగింది. మరల ముఅల్లిమ్ గారిట్లు వ్రాసిరి. ఒక వారం రోజుల తరువాత మరల జుమా నమాజ్ చదువించడం కోసం నేను వారి గ్రామమునకు వెళ్ళినప్పుడు వారి ఆరోగ్య పరిస్థితి కొంచం మేరుగుగా కనిపించింది. మరి కొన్ని రోజుల తరువాత అల్లాహ్ తాలా కృప వలన ఆయురారోగ్యము చేకూరునని నా నుండి కూడ వారికి ప్రత్యుత్తరం అందింది. అల్లాహ్ తాలా దయవలన వారి ఆరోగ్యం కొన్ని రోజులలోనే పూర్తిగా స్వస్థత పొందింది. మరి కొన్ని నెలలోనే వారి ఆరోగ్యవంతులైనారు. వారి పనులు వారు చేసుకోవడం ప్రారంభించారు. ఈ విధముగా దుఆల ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఒక నూతన జీవితంను ప్రసాదించడం జరిగింది. ఈ ఘటణ కూడ వారి విశ్వాస పటిష్టతకు కారణమైనది.

భారతదేశంలోని కర్ణాటక రాష్ట్రము నుండి అక్కడి జిల్లా అమీర్ ఇట్లు వ్రాసిరి. అక్కడి ఒక జమాఅత్ సదర్ గారికి మెదడువ్యాపు వ్యాధి సోకినందున ఆసుపత్రిలో చేర్పించబడిరి. ఈ వ్యాధికి చికిత్స అసాధ్యమని, శస్త్ర చికిత్స చేసేటప్పుడు ప్రాణము పోయే అవకాశమున్నదని వైద్యులు చెప్పిరి. వారు వెంటనే దుఆ కొరకు ఇక్కడికి నాకు ఉత్తరం వ్రాసారు. అల్లాహ్ తఆలా స్వస్థత కలిగించుగాకా! అని నా నుండి సమాధానము కూడ వారికి అందినది. ఒక నెల రోజుల తరువాత వైద్యులు వారిని మరల పరిశీలించగా బ్రెయిన్ ట్యూమర్ నామరూపాల్లేవని చూచి ఆశ్చర్యానికి గురైనారు. హుసేన్ గారు పూర్తిగా కోలుకోవడం అల్లాహ్ తఆలా కరుణ, దుఆల ఫలితమే.

బెల్జియం నుండి మన ముబల్లిఘ్ హాఫిజ్ ఎహ్‌సాన్ సికిందర్ గారు ఒక రోగిని గూర్చి తెల్పుచు ఈ విధముగా వ్రాసిరి. దావూద్ అనే అహ్మదీ మిత్రులు అనారోగ్యంనకు గురి అయ్యిరి. వారిని ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. వారి కాలేయం, ఊపిరితిత్తులు, కార్జాలు పనిచేయడం లేదని తెలింది. ఆపై ఆసుపత్రిలోనే వారికి గుండెపోటు వచ్చింది. వారికి వెంటిలెటర్ ద్వారా శ్వాస అందించసాగిరి. కొంత సమయం తరువాత డాక్టర్లు అసాధ్యమని సమాధానమిచ్చిరి. వారి కుటుంబసభ్యులు కూడ వారి అంత్యక్రియలు, సమాధి వంటి విషయాలలో సహాయం అందించమని జమాఅత్ సభ్యులను కోరడం జరిగింది. హాఫిజ్ సాహెబ్ స్వయముగా దుఆ చేస్తూ, నాకు కూడ దుఆ కోసం వ్రాయడం జరిగింది. మరల వారిట్లనిరి. జమాఅత్ సభ్యులకు కూడ దుఆ చేయమని తెల్పడం జరిగింది. మరుసటి రోజు సదర్ అన్సారుల్లాహ్, సెక్రటెరి తబ్లీఘ్ మొ॥ వారితో కూడిన ఒక జమాఅత్ బృందం వారిని పరామర్శించుటకు ఆసుపత్రికి వెళ్ళగా, డాక్టర్లు ముందుగా మేచ్చిన మందులు వారి శరీరంపై ప్రభావం చూపకపోయేవి, కాని ఆ మందులే నేటినుండి వారి శరీరాన్ని ప్రభావితం చేస్తున్నాయని తెల్పుచూ ఇదంత ఒక అద్భుతమని వారు ఆశ్చర్యమును వ్యక్తపర్చిరి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారి ఆరోగ్యం చాలా వరకు కుదుటపడింది. దాంతో ఈ అద్భుతం కేవలం దుఆల వలనే సాధ్యమైనదని డాక్టర్లు తెలుపడం జరిగింది. ఆ తరువాత వారికి అల్లాహ్ తాలా ఒక నూతన జీవితంను ప్రసాదించెను.

దుఆల ఆమోదంకు చెందిన మరికొన్ని వివిద సంఘటణలు గలవు. ఆ సంఘటణలు జమాఅత్ మరియు ఖిలాఫత్‌తో సత్సంబంధాలు నెలకొల్పుటకు, జమాఅత్ సత్యతను నిరూపించుటకు, దేవునిపై గల విశ్వాసాన్ని పటిష్టం చేయుటకు దోహదపడుతాయి.

సౌదియ వాస్తవ్యులైన ముస్తఫా గారు ఇట్లు తెల్పిరి. నేను నా కుటుంబసభ్యులతో కలసి జీవనం కొనసాగించుటకు నా ఉద్యోగ బదిలీ ఫలాన నగరానికి అయ్యేటట్లు దుఆ చేయగలరని నేను మీ సన్నిధిలో ఉత్తరం వ్రాసాను. చూడడానికి ఇది అసాధ్యముగా కనిపిస్తున్నప్పటికి ఒక అద్భుతం జరిగి బదిలీల పరంపర కొనసాగడం ప్రారంభమైనది. ఈ క్రమంలోనే నేను 33వ స్థానం నుండి 1వ స్థానంకు చేరుకున్నాను. అనగా ఇకపై ఎప్పుడు బదిలీ జరిగిన కూడ ముందుగా నాకు అవకాశం కల్పించెదరు. తద్వారా నేను నా కుటుంబంతో హాయిగా జీవనం సాగించవచ్చును. మరలవారిట్లు తెల్పిరి. వాస్తవానికి నా విషయంలో ఇదోక అద్భుతం. తమ తమ పరిస్థితులను ప్రతి ఒక్కరు అంచనా వేసుకోగలరు. కొన్ని విషయాలు చూడడానికి చిన్నవిగానే కనిపించిన వాటిని అనుభవించే వారికి తెలుస్తుంది అది ఎంత పెద్ద సమస్య అనేది. అవన్నియు అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే దూరమవుతాయి.

తంజానియా ప్రాంతంలోని మోరుగోరు జమాఅత్‌కు చెందిన లతీఫ్ సాహెబ్ ముఅల్లిమ్ గారు ఒక సంఘటణను ఇలా తెల్పిరి. మన జమాఅత్ నిర్మించిన ఒక మస్జిద్ సోలార్ సిష్టం బ్యాటరిని ఎవరో దొంగిలించారు. మరుసటి రోజు ఈ విషయం తెలుసుకున్న జమాఅత్ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో పిర్యాధు ఇచ్చుటకు బదులు అల్లాహ్ తాలాతో దుఆ చేసినచో ఫలితముండునని భావించిరి. పోలీస్ స్టేషన్‌లో కేవలం పోలీస్‌లు పిర్యాధును తీసుకొని వ్యవహారంను అక్కడికక్కడే వదిలివేయుదురు. ఎలాంటి ఫలితం ఉండదని భావించి దుఆ చేయడమే ఉత్తమముగా భావించిరి. అల్లాహ్ ఆస్థానంలో మోకరిల్లేదము, అతనినే అడుగుదామని నిశ్చయించుకొనిరి. ఈ బ్యాటరిని దొంగిలించిన వారిని అల్లాహ్ స్వయముగా శిక్షించాలని, మన బ్యాటరిని మనకు తిరిగి ఇప్పించాలని అందరు కలసి దుఆ చేసిరి. మరల వారిట్లు తెల్పిరి. దొంగతనంను గూర్చి విన్న కొందరు అహ్మదీయేతరులు కూడ ఏకమయ్యారు. తద్వారా బ్యాటరి దొంగిలించిన వారిని అల్లాహ్ తాలా పట్టుకొని, వారిని స్వయముగా శిక్షించాలని అహ్మదీయులు దుఆ చేసినట్లుగా ఆ గ్రామ ప్రజలందరికి తెలిసింది. ఆపై అహ్మదీయుల దుఆ త్వరగా ఆమోదించబడుతుందని, కావున త్వరలోనే దొంగ పట్టుబడునని అహ్మదీయేతరులు ప్రచారం చేయడం కూడ ప్రారంభించారు. ఎందుకనగా దొంగకు ఇప్పుడు తప్పించుకొనుటకు ఎలాంటి మార్గం లేదని అందరు భావించసాగిరి. మరల ఇట్లనిరి. ఒక రోజు గడవక ముందే దొంగిలించిన వ్యక్తి ఆ బ్యాటరిని ఎవరికి తెలియకుండా ఉదయం, తెల్లవారక ముందే సదర్ సాహెబ్ గారి ఇంటి ముందుపెట్టి వెళ్లిపోయెను. ఈ విధముగా అల్లాహ్ తాలా అహ్మదీయుల దుఆలను ఆలకించెను. తద్వారా అహ్మదీయేతరులలో కూడ దుఆపై నమ్మకం మరియు వీరు స్వచ్ఛమైనవారని, పావనులనే విశ్వాసం పెరిగిపోయింది.

మొత్తానికి ఈ సంఘటన ద్వారా అక్కడి దొంగలకు కూడ దేవుని భయం ఉన్నదనే విషయం అర్థమవుతుంది. దేవుని పేరు చెప్పినచో భయం కల్గును. కాని పాకిస్తాన్ ముల్లాల హృదయాలలో ఏమాత్రం దైవభీతి లేదు. దేవుని పేరు చెప్పి అతని ఆదేశాలకు భిన్నముగా నడుచుకుంటారు. వీరే జాతి ప్రజలలో విభేధాలు సృష్టిస్తున్నారు. అల్లాహ్ తాలా ముస్లిం సమజంపై దయచూపుగాకా!, ఆ దౌర్జన్యుల నుండి జాతికి త్వరగా విముక్తి కల్గించుగాకా!.

ముబల్లిఘ్ ఇంచార్జి గనీకనాకరీ గారు మరొక సంఘటనను గూర్చి తెల్పుచూ ఇట్లు వ్రాసిరి. ఒక వినమ్రుడైన క్రొత్త అహ్మదీ నవయువకుడు

సులేమాన్ గారు జీవితము సమర్పించి జమాఅత్ సేవ చేస్తానని తన కోరికను తెలియపర్చిరి. వారి కొరిక మేరకు సీరాలియోన్ జామిఅ అహ్మదియ్య (ఆధ్యాత్మిక విశ్వ విద్యాలయము)లో ప్రవేశము పొందుమని మేము సలహా ఇచ్చితిమి. వారు రాజీ పడి ఆనందముతో సన్నాహాలు మొదలు పెట్టిరి. ఇంకా అహ్మదియ్యత్‌లో చేరని వారి తల్లిదండ్రుల అనుమతి పొందుటకు వారిని మేము మిషన్ హౌజ్ పిలిపించితిమి. చూడడానికి వారు చాలా సంతోషము వ్యక్తము చేసి అన్ని విషయములు ఆలోచించుకొని రెండు రోజుల తరువాత తమ అభిప్రాయాన్ని తెల్పుటకు వస్తామని వెళ్లిపోయిరి. వారు తిరిగి వెళ్ళిన తరువాత తమ మౌల్వీతో ఈ విషయంలో సలహా తీసుకోగా, అతడు వారిని రెచ్చగొట్టి మాకు వ్యతిరేకంగా పోలీస్ స్టేషన్‌లో వ్యాజ్యము వేయించెను. అహ్మదియ్య జమాఅత్ సభ్యులు ముస్లిములు కారు, వీరు ఉగ్రవాదులు, ఇప్పుడు ఈ బాలున్ని ప్రేరేపించి ఉగ్రవాదునిగా మార్చుచున్నారని ఫిర్యాదు చేసెను. మరల ఇట్లనిరి: ఈ విషయంలో మేము చాలా ఆందోళనకు గురైతిమి. నాకు కూడ వారు దుఆ కొరకు వ్రాసిరి. ప్రయత్నము చేయుచు దుఆ చేయగలరు అల్లాహ్ తఆలా కరుణించునని నేను కూడ సమాధానము పంపితిని. పోలీస్‌లు విచారణ చేపట్టినప్పుడు వారికి జమాఅత్‌ను గూర్చి పరిచయం చేయబడెను. లీఫ్ లెట్స్ కూడ అందించబడెను. అప్పుడు అల్లాహ్ తఆలా కృపానుసారము పోలీస్ కమీషనర్ వ్యాజ్యమును కొట్టివేయడమే గాక, వీరు తెలుపుచున్న ఇస్లాం నాకు ఎంతో మంచిగా, శాంతియుతమైనదిగా అనిపించుచున్నదని వారికి సమాధానమిచ్చిరి. మరల పోలీస్ కమీషనర్ ఇట్లనిరి. నాకు మరింత సమాచారము అందించండి. నేను కూడ ఈ జమాఅత్‌లో చేరదలచుకున్నాను.

మరొక సంఘటనను గూర్చి మాలికి చెందిన ముబల్లిఘ్ ముస్తన్సిర్ గారు ఈ విధముగా తెల్పిరి. ఈ సంవత్సరము జల్సా సాలానలో అధిక సంఖ్యలో పాల్గొనాలని సభ్యులను ప్రోత్సహించడం జరిగింది. జల్సా నిర్వహించే ప్రాంతానికి ప్రోత్సహిస్తున్న జమాఅత్‌కు సుమారు 400 కిలోమీటర్ల దూరం గలదు. అక్కడ నివసించేవారు అధికులు పేదవారు. అక్కడికి చేరుకోవడం కోసం, ఇంత దూరం ప్రయాణం చేయడం కోసం వారికి సుమారు 10,000 వేల ఫ్రాంక్‌కు పైగా ఖర్చు అవుతుంది. పేదవారు ఇంత పెద్ద మొత్తమును సిద్ధం చేసుకోవడం, కుటుంబ సమేతంగా జల్సాలో పాల్గొనడం వారికి చాలా కష్టం. ఆ సభ్యులలో ఒకరు యహయా గారు, వీరు నదులలో చేపలు పట్టి మార్కెట్‌లో అమ్మేవారు. వారు చాలా కష్టపడి ఒక వ్యక్తికి సరిపడునంత కిరాయిని ప్రోగుచేసుకొనెను. ఆ తరువాత మాతో వారిట్లనిరి. గత సంవత్సరం నేను జల్సాలో పాల్గొన్నాను. కావున ఈ సంవత్సరము కూడ ఒక వ్యక్తికి సరిపడునంత కిరాయి ప్రోగుచేసినందున నేను నా భార్యను జల్సాకు పంపాలని నిశ్చయించుకున్నాను. అందుకు మురబ్బి గారు మీ సంకల్పం చాలా బాగుంది. కాని మీరు కూడ జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించగలరు, ఆపై అల్లాహ్ తాలాతో కూడ జల్సాలో పాల్గొనుటకు కావలసినంత ధనము జమా అయ్యే విధముగా చేపలు దొరకవలెనని దుఆ కూడ చేయమని సలహా ఇచ్చిరి. మొత్తానికి జల్సాలో పాల్గొనుటకు బృంద సభ్యులు బయలుదేరు రోజుకు ముందు రాత్రి 8 గం॥లకు ఆ వ్యక్తి మిషన్ హౌజ్‌కు వచ్చిరి. వారి చేతిలో సుమారు 12 కిలోల ఒక చేప గలదు. వారిట్లు తెల్పిరి. ఉదయం నేను నదిలో చేపలు పట్టుటకు వల వేసినప్పుడు రేపే బృందం బయలుదేరుతుంది. కాని నా వద్ద ప్రయాణ ఖర్చులకు డబ్బు లేదు. ఓ అల్లాహ్ నేను జల్సాలో పాల్గోనుటకు కాలవసిన ఏర్పాట్లు చేయుమని దుఆ చేశాను. నా సంకల్పం స్వచ్ఛమైనది. సాయంత్రం నేను వల తీయుటకు వెళ్ళగా అందులో చేపల గుంపు గలదు. ఆ చేపలను తీసుకొని నేను ఒడ్డుకు రాగానే ఒక వ్యక్తి ఆ చేపలన్నింటిని 18,000 ఫ్రాంక్‌లకు కొనుగోలు చేసెను. కావున నేను మీకు ఆ చేపలను చూపించుటకు వారి నుండి అనుమతి తీసుకుంటిని. మొత్తానికి ఈ చేపల వలన నా ప్రయాణ ఖర్చులకు సరిపడ ధనము సమకూరింది. అందుకని మేము భార్య, భర్తలము జల్సాలో పాల్గొనుటకు వచ్చామని, ఇంకా డబ్బులు మిగిలాయని కూడ వారు తెల్పిరి.

అల్లాహ్ తఆలా దుఆ ఆమోదము ద్వారా అహ్మదీయుల విశ్వాసములో ఏ విధముగా పటిష్టతను, ఖిలాఫత్ మీద నమ్మకము కలిగించునో తనకు ఎదురైన ఒక సంఘటనను తెలుపుచు మాలీకి చెందిన ఇద్రీస్ తరావుడే గారిట్లు తెలిపిరి. 2008 సం॥లో మీరు ఘానాలో పర్యటించినప్పుడు (2008వ సం॥లో ఖిలాఫత్ జూబ్లి సభలో నేను పాల్గొంటిని. ఈ అహ్మదీయుడు జల్సాలో పాల్గొనెను. ) వారిట్లనిరి. అప్పుడు నేను కోళ్ల ఫారం నడుపుచుంటిని. నేను కోళ్లను వదిలి ఘూనా జల్సాకు వెళ్ళగా, కోళ్లన్ని చనిపోయినవి. నా వ్యాపారానికి పెట్టుబడి పెట్టిన వ్యక్తి కూడ నేను అహ్మదీయుడనని, అహ్మదీయుల సభకు వెళ్ళినందునే కోళ్లన్ని చనిపోయాయని తెలుసుకొని, నా వ్యతిరేకతలో అతడు మరింత అంధుడయ్యెను. ఒక వారము రోజుల లోపు ఒక లక్షా 50 వేల ఫ్రాంక్ సీఫా డబ్బులు చెల్లించమని నేను తిరిగి వచ్చిన తరువాత నాకు సందేశము పంపెను. నా వద్ద డబ్బులు లేకుండెను. కనుక నా ఈ వ్యతిరేకి నన్ను చాలా ధారుణంగా అవమానించునని నేను చాలా ఆందోళనకు గురైతిని. వర్తమాన ఖలీఫా అభిమానములో నేను సభకు వెళ్లియుంటిని. కనుక అల్లాహ్ తఆలా ఏదో ఒక రకంగా ధనమును ఏర్పాటు చేయమని నేను రాత్రంతా దుఆ చేసితిని. మరల ఇట్లుతెల్పిరి. ఒక లారీ నుండి క్రింద పడివున్న ధాన్యమును నేను సేకరించుచున్నట్లు నాకు స్వప్నములో చూపబడెను. వారికి లారి ఉన్న ప్రాంతమును మరియు ధాన్యమును పడి ఉన్న ప్రాంతమును చూపబడింది. స్వప్నములో చూపబడిన స్థలానికి వేకువజామున వెళ్లగా అక్కడ లారీ లేకుండెను. కాని ధాన్యము పడివుండెను. ధాన్యమును దగ్గరికి చేయుచుండగా ఒక నల్లటి రంగు గల ప్లాస్టిక్ సంచి లభించెను. దానిని తెరువగా ఒక లక్ష 80 వేల ఫ్రాంక్ సీఫా అందులో గలదు. అక్కడి ప్రజలను వాకబు చేయగా వారు రాత్రి వేళలో అక్కడ ఒక లారీ ఉన్నట్లుగా, అది సెనెగాల్ వైపు వెళ్లిపోయినట్లుగా తెల్పిరి. అందుకు నేను వారితో నాకిక్కడ కొంత డబ్బు దొరికింది. అది ఎవరిదో తెలిపి, దానిని తనతో తీసుకెళ్లవచ్చునని ప్రజలకు తెలిపియుంటిని. కాని ఎవరు రాలేదు. అనంతరం సాయంత్రం వేళ ఆ యజమాని వచ్చి అమర్యాదగా మాట్లాడుచుండగా, అల్లాహ్ తాలా నా కోసం డబ్బు ఏర్పాటు చేసాడు. కావున సహనం పాటించుము. నీ డబ్బు నీకు తిరిగి ఇచ్చెదనని అతనికి తెల్పియుంటిని. నేను అతనికి ఆ డబ్బులు చెల్లించితిని. అనేక సంవత్సరములు గడిచినను ఇప్పటికి ఆ డబ్బు తనదని ఎవరు రాలేదు.

అదే విధముగా జర్మని నుండి మన ముబల్లిఘ్‌గారు హాఫీజుల్లాహ్ బరోన గారు ఇట్లు తెల్పిరి. లెబ్‌నాన్‌కు చెందిన ఒక నూతన అహ్మదీ మిత్రుడు ఎహ్‌సాన్ గారితో జర్మనిలో పరిచయం ఏర్పడింది. పరిచయం చేసుకుంటున్న


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

సమయంలో వారు తమ పౌరసత్వం కొరకు దుఆ చేయగలరని నాతో విన్నవించుకొనిరి. ఎందుకనగా ఏ సమయంలోనైన నిన్ను ఇక్కడి నుండి పంపించడం జరుగుతుందని పోలీస్‌లు వారికి ముందుగానే సూచనలు చేసారు. కాని ఆ మిత్రుని విశ్వాసం పటిష్ఠ స్థాయికి చేరినందున అల్లాహ్ తాలా ఒక అద్భుతము చూపెను. వారికి ఎలాంటి రాజకీయ అండ లభించదని, వారు తిరిగి వెళ్ళిపోవుదురని పోలీస్‌లు ఊహించుకొనిరి. కాని మూడు సంవత్సరాల కోసం వారికి రాజకీయ అండదండలు లభించాయి. ఇప్పుడు వారు చాలా హర్షంను వ్యక్తం చేస్తున్నారు. కేవలం దుఆల వలనే అల్లాహ్ తాలా అద్భుతాన్ని చూపించెనని వారు అందరికి తెలుపేవారు.

అల్లాహ్ తాలా ముస్లిమేతరులకు కూడ అహ్మదీయుల దుఆలు స్వీకరించబడు దృశ్యాలను చూపించును. తద్వారా వారు కూడ ఇస్లాం యొక్క దేవుడు దుఆలను స్వీకరించు దేవుడనే అభిప్రాయంను ఏర్పర్చుకుందురు. మిర్జా అఫ్జల్ సాహెబ్ కెనడా నుండి ఇలా వ్రాసిరి. మేము వేంకూర్ పశ్చిమ దిశలో గల పట్టణంలో ఇంటర్‌ఫేత్ కార్యక్రమములో పాల్గొనుటకు వెళ్ళాము. ఒక ఫోన్ బుక్ చూసి అందులో గల ఒక సిక్కు వ్యక్తి నెంబర్‌కు ఫోన్ చేసి, మేము ఇక్కడ ఇంటర్ ఫేత్ చేపట్టాలని, అందుకోసం మిమ్ములను కలువాలని తెలిపాము. వారు ఎంతో ఆనందముతో మమ్ము స్వాగతించిరి. భోజనం ఏర్పాటు చేసెను. తన గృహంలోనే జొహర్ మరియు అసర్ నమాజ్ సల్పుకొనుటకు అనుమతినిచ్చెను. వారు కాన్ఫెరెన్స్‌కు అన్ని రకాలుగా సహకారమందించెదనని వాగ్దానము చేసెను. మేము తిరిగి వెళ్ళునప్పుడు వారు ఎంతో సౌమ్యముగా మా కుమారుడికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడుని ప్రసాదించమని అల్లాహ్‌తాలాతో దుఆ చేయుమని విన్నవించుకొనెను. అందుకు మేము సరేనని సమాధానం ఇస్తూ అక్కడే చేతులు ఎత్తి దుఆ చేసితిమి. ఆ తరువాత ఈ విషయంను గూర్చి మా ఖలీఫాకు దుఆ కొరకు లేఖ వ్రాయుదుమని కూడ వారికి తెల్పితిమి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఒకటిన్నర సంవత్సరాల తరువాత తనకు మనుమడు పుట్టినాడని తెల్పుటకు ఎంతో సంతోషముగా ఫోన్ చేసెను.

దుఆల ఆమోదము గురించి ఈ కొన్ని సంఘటనలను నేను తెలిపితిని.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. " సహజ సిద్ధముగా కూడ దుఆలు ఆమోదమైనట్లు ఎన్నో ఆధారాలు గలవు. " ప్రారంభంలోనే బాలుడు ఏడ్చినప్పుడు తల్లి ఎదలో పాలు పొంగుతూ వచ్చుననే ఉదాహరణను ప్రస్తావించడం జరిగింది. ఇది ప్రకృతి పరమైన సిద్ధాంతమే. వారిట్లు తెల్పిరి. ఈ చట్టము ప్రకారమే "అన్ని కాలాలలో అల్లాహ్ తఆలా సజీవ ఉదాహరణలను పంపును."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 199, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

దుఆల ఆమోదింపుకు సజీవ ఉదాహరణలలో భాగస్వామి కాదలచినచో కొన్ని నియమ నిబంధనలను తప్పక పాటించవలెను. దుఆలు ఆమోదించబడలేదని కొందరు మొర పెట్టుకొందురు. వారిట్లనిరి. అందుకోసం కొన్ని నిబంధనలు గలవు. "దుఆల నియమములలో మొదటగా సత్కర్మలు చేయుచూ, విశ్వాసమును కలిగించుకొనవలెను. ఎందుకనగా తన విశ్వాసములను చక్కదిద్దుకొనని, సత్కర్మలు చేయకుండా దుఆ చేయు వ్యక్తి అల్లాహ్ తఆలాను పరీక్షించినవాడగును."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 200. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

విశ్వాసమును నమ్మకమునకు అనుగుణముగా ధృఢపరచవలసిన అవసరమున్నట్లుగానే, దానితో పాటు అల్లాహ్ తఆలా ప్రీతి మేరకు. అతని ఆదేశముల ప్రకారము ఆచరణను మార్చుకొనుట అనివార్యము. అల్లాహ్ తఆలా ఆదేశము మేరకు ఐదు పూటలు నమాజులు సలుపకుండా, ప్రాథమిక హక్కు చెల్లించకుండా ఇబ్బందులలో చిక్కుకొన్నప్పుడు మనము అల్లాహ్ తఆలాను గుర్తుచేసుకున్నచో, ప్రజల హక్కులు కూడ చెల్లించుట గుర్తుకొచ్చినచో భావ్యము కాదు. మొదట తమ స్థితిని మెరుగుపరచుకోవలెను. సత్కర్మలు లేనిదే విశ్వాసపరంగా మెరుగుపడడమే సరిపోదు. అల్లాహ్ తఆలా హక్కులు చెల్లించుట, ప్రజల హక్కులు చెల్లించుటయే సత్కర్మలనబడును. అప్పుడే అల్లాహ్ తఆలా దుఆలను ఆమోదించును. అల్లాహ్ తఆలా ఆదేశముల ప్రకారము తమ జీవితములను మార్చుకొనుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! ప్రార్థనలు, దుఆల హక్కును మనము సదా చెల్లించుటకు అనుగ్రహించుగాక!

నమాజ్ తరువాత నేను రెండు పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. మొదటిది చౌధ్రి నెఅమతుల్లాహ్ సాహి గారిది. వీరు తమ పదవి విరమణ తరువాత, బహుశా అంతకు ముందే కావచ్చు తమ జీవితంను అంకితం చేసిరి. సదర్ అంజుమన్ అహ్మదియ్య పాకిస్తాన్‌లో వీరు నాజిం జాయిదాద్‌గా సేవలందించుచుండిరి. వీరు 15 జనవరి న కెనడాలో మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون - . చౌధ్రి జఫ్రుల్లాహ్ ఖాన్ గారి తల్లి హజ్రత్ హుసేన్ బీబీ ద్వారా వీరి వంశీయులు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. వారు ఒక స్వప్నమును చూసిన తరువాత ఖాదియాన్ వెళ్ళి బైఅత్ చేసిరి. హుస్సేన్ బీబీ గారి భర్త హజ్రత్ నుస్రతుల్లాహ్ ఖాన్ గారి తమ్ముడు గులాం అహ్మద్ గారు కూడ ఖాదియాన్ వెళ్ళి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి హస్తాలపై బైఅత్ చేసి వచ్చిరి. వీరు చౌధ్రి నెఅమతుల్లాహ్ గారి తాతాగారు. చౌధ్రి గారికి జమాఅత్‌నకు సేవలందించు భాగ్యము కూడ లభించినది. వీరు హైద్రాబాద్ జిల్లా (పాకిస్తాన్) అమీర్ గా ఉండిరి. హైద్రాబాద్ జిల్లా నాజిమ్‌గా ఉండిరి. ఖాయిద్ ఖుద్దాముల్ అహ్మదియ్య హైద్రాబాద్‌గా ఉండిరి. నాజిమ్ జాయిదాద్ సదర్ అన్జుమన్ అహ్మదియ్య రబ్వా పాకిస్తాన్‌గా ఉండిరి. బాల్యము నుండే క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజ్ చదివేవారు. తుది శ్వాస వరకు సల్పుటకు ప్రయత్నించిరి. సామూహిక నమాజ్ క్రమం తప్పక చదివేవారు. వాతావరణం ఎలా ఉన్నప్పటికి చలిగా ఉన్నను, వర్షం కురుస్తున్నను మస్జిద్‌కు చేరుకొని సామూహిక నమాజ్ సల్పుటకు ప్రయత్నించేవారు. దుఆల పట్ల వారికి అసాధారణ నమ్మకముండేది. ఖిలాఫత్ పట్ల వారికి అపూర్వ అభిమానముండేది. జల్సా సాలానాలో పాల్గొనుటకు అధిక ప్రాధాన్యత నిచ్చేవారు. ఖిలాఫత్‌కు పూర్వం ఒకసారి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మహుల్లాహ్ తాలా హైదరాబాద్‌ను పర్యటించినప్పుడు దారిలో చౌధ్రి గారి గృహము వచ్చును. హుజూర్ గారు అక్కడికి వెళ్ళిరి. కొద్ది సేపు విశ్రాంతి తీసుకొనిరి. ఆ సమయంలో చౌధ్రి గారు ఇంట్లో లేకుండిరి. కావున హుజూర్ గారు చౌధ్రి గారి శ్రీమతితో చౌధ్రి గారిని ఇకనుండి ధార్మిక సేవకు సమయం కేటాయించమని చెప్పండి అని తెల్పిరి. ఆ సమయంలో చౌధ్రిగారు జమాఅత్‌లో ఒక పదవిదారునిగా సేవలందించు చుండిరి. కాని ఒక సందేశం చౌధ్రిగారికి లభించడంతో వారు వెంటనే జీవితంను అంకితం చేసిరి. ఈ విషయంను గూర్చి లేఖ వ్రాసిరి. ఎల్లప్పుడు ఉద్యోగులకన్న ముందే కార్యాలయమునకు వచ్చుటకు ప్రయత్నించేవారు. ఎంతో సహనము, కృతజ్ఞతాభావం కలిగినవారు. ఇతరుల బాధలను తీర్చుటకు ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. తమ మనసును






అదుపులో ఉంచుకునేవారు, ఎంతో నిర్మలమైన స్వభావికులు. చిన్నచిన్న వ్యాధులను గూర్చి లేదా బాధలను గూర్చి ఎన్నడు ఎవరి వద్ద ప్రస్థావించలేదు. ఉద్యోగము చేస్తున్నప్పుడు వారు మంచి వేతనము పొందేవారు. కాని స్వీయ ఖర్చులకు ఎక్కువగా ఉపయోగించుకునే వారు కాదు. డబ్బుగల వ్యక్తియని ఎవరికి తెలియనీయలేదు. ఎంతో నమ్మకముగా తమ విధులను నిర్వర్తించెను. టెక్స్ టైల్ ఇండస్ట్రీలో వారు పని చేసిరి. అందువలన వారి యజమానులకు వారిపై పూర్తి నమ్మకం ఉండేది. వారి కుమారుడు ఫైసలాబాద్‌లో టెక్స్‌టైల్ ఇండ్రస్ట్రీని ప్రారంభిస్తున్న సమయంలో ఇతర టెక్స్‌టైల్ కంపనీల యజమానులు ముందుకు వచ్చి వీరిపై గల నమ్మకంతో ఎలాంటి గ్యారంటి, పూచికత్తు లేకుండానే వారి కంపనీతో కలసి పనిచేయుదుమని తెల్పిరి. ఎందుకనగా నీవు చౌధ్రిగారి కుమారుడవనే ఈ ఒక్క పూచికత్తు చాలని వారు సంతృప్తిని వ్యక్తపర్చిరి. వారికి టెక్స్‌టైల్ ఇండ్రస్ట్రీలో మంచి పేరు గలదు. వర్తమాన ఖలీఫాకు ఉత్తరము వ్రాయాలని తమ సంతానానికి సూచించేవారు. వారు తమ గుర్తుగా ముగ్గురు కుమార్తెలను, ఇద్దరు కుమారులను వీడి వెళ్ళిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము వారు వసియ్యత్ చేసిరి.

వారి మిత్రులు ఒకరు ఈ విధముగా వ్రాసిరి. చౌధ్రి నెఅమతుల్లాహ్ గారి తండ్రి చౌధ్రి ఇనాయతుల్లాహ్ గారు చౌధ్రి జఫరుల్లాహ్ ఖాన్ గారి పిన్నాన్న కుమారుడు. ఒకసారి జఫరుల్లాహ్ ఖాన్ గారికి చౌధ్రి నెఅమతుల్లాహ్ పట్ల వారి తండ్రికి కోపం వచ్చిందని తెలియగా, చౌధ్రి జఫరుల్లాహ్ గారు చౌధ్రి ఇనాయతుల్లాహ్ గారికి ఈ విధముగా లేఖ వ్రాసిరి. నేను పాకిస్తాన్‌లో ఉండగా నాకు తెలిసిన విషయమేమనగా, మీకు ఏదో ఒక కారణంగా నెఅమతుల్లాహ్‌పై కోపం గలదని తెలిసింది. ఏది ఏమైనప్పటికి నేను మీకు తెల్పునదేమనగా చి॥ నెఅమతుల్లాహ్ ఇంగ్లాండ్‌లో ఉన్నంత కాలం, వారు ఇక్కడికి చదువుకోవడం కోసం వచ్చిరి. ఆ సమయంలో చౌధ్రి జఫరుల్లాహ్ ఖాన్ గారు కూడ ఇక్కడే ఉండేవారు. నేను ఇంగ్లాండ్ ఎప్పుడు వెళ్ళిన చి॥నెఅమతుల్లాహ్ నన్ను కలుసుకొనుటకు వచ్చేవాడు. ఆ తరువాత అతడు అనారోగ్యంతో స్విర్జలాండ్‌లో ఉన్నప్పుడు అక్కడ కూడ కలుసుకునేవారము. చౌధ్రీ జఫరుల్లాహ్ ఖాన్ గారు మరల ఇట్లు వ్రాసిరి. నేను ఎంతో నమ్మకంతో చెప్పగలను. నేను ఆ చి॥విని ఎల్లప్పుడు విధేయుడిగా, ఆతిథ్యుడిగా, సద్గుణములు గలవాడిగా, మంచి అలవాట్లు గలవాడిగా, స్వచ్ఛత గలవాడిగా, సహాయకారిగానే చూసాను. అతని సులక్షణాలు, సద్గుణాల కారణంగా అతనికి మీరు తండ్రినని గర్వముగా చెప్పుకోవచ్చును. మరల ఇట్లు వ్రాసిరి. బయటి ప్రపంచంలో ఉన్నంత కాలం ఎంతో సజ్జనుడిగా ఉండెను. అతని స్వభావరీత్య నేను ముగ్ధుడనైనాను. నేను క్రమం తప్పకుండా అతని కోసం దుఆ చేస్తుంటాను. నేడు కూడ ప్రతి నమాజ్‌లో నేను దుఆ చేస్తూనే ఉన్నాను. మరల ఇట్లు వ్రాసిరి. నేను తెల్పు సత్యమేమనగా, విదేశాలలో విద్యాభ్యాసం చేస్తున్న మన ముగ్గురు ఆప్తులలో చి॥ నెఅమతుల్లాహ్‌యే అందరికన్న ఉత్తముడిగా, పావనుడిగా జీవిస్తున్నాడు.

మరల వారి నజామత్ జాయిదాద్ కార్యాలయపు ఒక ముఖ్తారే ఆమ్ కార్యదర్శి గారిట్లు వ్రాసిరి. ఏనాడు వారు అధికారికంగా వ్యవహరించలేదు. ఎల్లప్పుడు మృదు స్వభావం గల ఆత్మీయులుగానే వారిని చూశాము. ఎంతో విధేయత, వినమ్రత గలవారు. సాధారణమైన జీవనశైలిను అలవర్చుకున్నారు. ప్రాపంచికపరంగా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టినను వారిలో ఎంతో వినమ్రత ఉండేది. పై అధికారులతో ఎంతో వినయముగా, గౌరవంగా వ్యవహరించేవారు. పై అధికారులు వారి కన్న వయస్సులో చిన్నవారైనను వారిని ఎప్పుడు గౌరవిస్తూనే ఉండేవారు. వారు ఈ విషయంను కూడ ప్రస్తావించారు.

ఇది అక్షర సత్యం. జీవితంను అంకితం చేసిన తరువాత వారు తమ వ్యక్తిత్వంను అంతం చేసుకొనిరి. నేను అనే భావన ఏనాడు వారిలో కనిపించలేదు. నేను వారి కార్యాయమునకు వెళ్ళిన ప్రతిసారి నేను వారిని దైవనామ స్మరణలో లీనమవడంను చూశాను. జమాఅత్ వ్యవస్థ విషయంలో అన్ని రకాల బంధుత్వాలను, బాంధవ్యాలను ప్రక్కన పెట్టేవారు. వాస్తవానికి వారు బంధుత్వానికి చాలా ప్రాముఖ్యతనిచ్చే వారు. మరల ఇట్లనిరి. రబ్వాలో ఒకరు జమాఅత్ స్థలమును ఆక్రమించిరి. ఆపై తనను ఇతరులు ఏమి అనకూడదనే ఆలోచనతో ప్రజలలో తమకు చౌధ్రి గారితో బంధుత్వం ఉన్నదనే భావవను వదిలారు. చౌధ్రీ గారికి ఈ విషయం తెల్సినప్పుడు వారితో చాలా కఠినముగా వ్యవహరించెను. తన అట్టి బంధువుతో కఠినంగా వ్యవహరించినట్లుగా గతంలో ఎవరి పట్ల కూడ వారు అంత కఠినత్వంను చూపలేదు. వాస్తవానికి అనేకులు ఇలాగే ఆక్రమణలు చేశారు.

మరల వారిట్లనిరి. నాకు చౌధ్రీగారు ఒక విషయాన్ని ఇలా తెలియజేసారు. జీవితంలో నేను ఎప్పుడు నా భార్యతో గొడవ పడలేదు. ఖిలాఫత్ ప్రస్తావన వచ్చినప్పుడు వారి కళ్ళలో ఆనందం కనిపించేది. ఒకసారి వారి ఒక కుమారుడి సంబంధం ఒక చోట కుదురింది. ఖలీఫతుల్ మసీహుర్రాబే (ర) కు ఈ వివాహ బంధం నచ్చలేదనే విషయం వారికి ఏదో విధముగా తెలిసింది. వారు వెంటనే తన కుమారుడిని పిలిచి, ఈ సంబంధాన్ని తెంచుకొమ్మని నేను నీకు చెప్పడం లేదు, ఒత్తిడి చేయడం లేదు. కాని ఖలీఫతుల్ మసీహుర్రాబే (ర) గారికి ఈ సంబంధం నచ్చలేదు, కావున వారు ఈ వివాహంలో పాల్గొనలేరని తెలిసింది. అందుకు వారి కుమారుడు స్వయముగా ఆ సంబంధాన్ని వదులుకున్నాడు. వారి స్థాయి అంతస్థులను అల్లాహ్ తఆలా పెంచుగాక! వారి పుణ్యములను వారి సంతానము కొనసాగించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

రెండవ అంత్యక్రియ ప్రార్థన జఫ్రుల్లాహ్ ఖాన్ బటర్ కర్తూ షేఖూపూర గారిది. వీరు 9 జనవరి, న మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون . వీరు జన్మతః అహ్మదీయులు. వారి తండ్రి చౌధ్రి అల్లాహ్ దత్తా గారు 1928లో అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. షేఖూపూర జిల్లాలోని తమ గ్రామము కర్తులో వీరు సదర్ జమాఅత్‌గా సేవలందించిరి. తహజ్జుద్ నమాజ్ క్రమం తప్పకుండా సలుపేవారు. ఐదు పూటల నమాజులు సలుపేవారు. ఖుత్బాలను క్రమం తప్పకుండా వినేవారు. చందాలు క్రమం తప్పకుండా చెల్లించేవారు. స్వభావరీత్య సౌమ్యములే అయినను వారి పిల్లల పెంపకంలో మాత్రం సూక్ష్మ మార్గాలన్నింటిని ఎంచుకున్నారు. వారికి ముగ్గురు కుమార్తెలు, ముగ్గురు కుమారులున్నారు. వారి ఒక కుమారుడు సాజిద్ మహమూద్ బటర్ గారు మురబ్బీగా సేవలందిస్తున్నారు. ప్రస్థుతం వారు జామిఅ అహ్మదియ్య ఘానాలో ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు. తమ జమాఅత్ బాధ్యతల వలన వారు తమ తండ్రి అంత్యక్రియలలో పాల్గొనలేక పోయిరి. అల్లాహ్ తాలా వారికి సహనం మరియు సంయమనం అందించుగాకా! వీరు ఇలా వ్రాసిరి. బాల్యంలో మా క్రమశిక్షణ పట్ల మా తల్లిదండ్రులు చాలా శ్రద్ధ చూపారు. ఎప్పుడు వారు నన్ను వెంటబెట్టుకొని మస్జిద్‌కు వెళ్ళేవారు. ఎవరైన అతిథులు వచ్చినచో నన్ను చూపిస్తూ ఇతనిని జీవిత సమర్పితులలో చేర్పించాను, ఇకపై జామిలో చేర్చాలి అని ఎంతో సంతోషంగా వారికి పరిచయం చేసేవారు. దాని ఫలితముగా నా మదిలో ఇతర చదువులను గూర్చి ఏ ఆలోచనలు రాలేదు. నేను జామిఅకు వెళ్ళాలి అనే ఆలోచనయే నాలో ఉండెను.

అల్లాహ్ తఆలా వారి పుణ్యములను వారి సంతానము కొనసాగించుటకు అనుగ్రహించుగాకా! ఏ ఆశయంతో వారు తన కుమారుడిని అంకితం చేసారో ఆ ఆశయ సాధనకు, దానిని నెరవేర్చుటకు ప్రయత్నించు అవకాశం వారి కుమారుడికి లభించుగాకా!, అల్లాహ్ తాలా ఈ కీ॥ శే॥ వారి స్థాయిని పెంచుగాకా, వారి పట్ల దయ, కరుణతో వ్యవహరించుగాకా! ఆమీన్.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్తూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

**(123వ జల్సా సాలాన ఖాదియాన్ యొక్క సంక్షిప్త నివేదిక. (ప్రారంభ రీత్యా 126వ సం॥)**

## అహ్మదియ్య కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో విజయవంతముగా, శుభప్రధముగా 123వ వార్షిక జల్సా నిర్వాహణ.

**+ 44 దేశాల ప్రతినిధులు, 20,048 మంది అహ్మదీయ సభ్యులు జల్సాలో పాల్గొనడం.**

**తహజ్జుద్ నమాజ్, పవిత్ర ఖురాఆన్ బోధనలు, దైవనామ స్మరణలతో, ఉలమాల ఉపన్యాసాలతో అలరించిన వాతావరణం.**

అదే విధముగా హుజూర్ అన్వర్ జూన్ 23, 2017 నాటి జుమా ప్రసగంలో జమాఅత్ పదవిదారుల బాధ్యతలను తెల్పుచూ ఇలా ప్రసంగించిరి. రమజాన్ మాసంలో ప్రత్యేకించి పవిత్ర ఖుర్ఆన్ పఠనము వైపు శ్రద్ధ చూపవలెను. ఒక్కసారి అయినా పవిత్ర ఖుర్ఆన్ పఠనమును పూర్తి చేయాలని అనేకులు ప్రయత్నిస్తుంటారు. ఎందుకనగా అది సాంప్రదాయం. కాని ఈ మాసంలో పవిత్ర ఖుర్ఆన్ పఠనమువైపు చూపిన ప్రత్యేక శ్రద్ధ తదుపరి రోజులలో కూడ ప్రతి రోజు క్రమం తప్పకుండా ఎంతో కొంత పవిత్ర ఖుర్ఆన్ భాగంను పఠించాలనే ఆలోచన కలుగుటకు దొహదవడాలి. వివిధ సమయాలలో నమాజ్ సల్పు విషయంవైపు అల్లాహ్ తాలా శ్రద్ధ చూపినట్లుగానే పవిత్ర ఖుర్ఆన్ పఠనము వైపు కూడ ఈ విధముగా శ్రద్ధ చూపెను. **వల్ ఖుర్ఆనల్ ఫజ్ర్, ఇన్న ఖుర్ఆనల్ ఫజ్రి కాన మష్‌హూద.** అనగా ఫజర్ సమయంలో పఠనము చేయుటకు ప్రాధాన్యతనివ్వుము. నిశ్చయంగా ఫజర్ సమయంలో పఠనం చేయడం సాక్ష్యమిచ్చినట్లు అవుతుంది. కావున కేవలం కొన్ని ప్రత్యేక రోజుల వరకే పవిత్ర ఖుర్ఆన్ పఠనాన్ని పరిమితం చేయకూడదు. నమాజ్‌లతో పాటు ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ పఠన ప్రాముఖ్యతను గూర్చి తెలుపడమైనది. పఠనముతో పాటు దానిని అర్థం చేసుకోవలసి ఉన్నది. దాని అనువాదంను చదవవలెను. తద్వారా అల్లాహ్ తాలా ఆదేశములను గూర్చి అవగాహన కూడ మనకు తెలుస్తుంది. నేటి కాలంలో ప్రత్యేకించి పవిత్ర ఖుర్ఆన్‌ను అధికముగా పఠించవలసిన ఆవశ్యకత గలదు. ముసల్మానులుగా గుర్తించబడేవారే పవిత్ర ఖుర్ఆన్ బోధనలను విస్మరించారు. తమ ఉపన్యాసం చివరిలో వారిట్లు తెల్పిరి. అల్లాహ్ తాలా మనందిరికి, ప్రత్యేకించి పదవిదారులకు హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తలా బినస్రిహిల్ అజీజ్ గారి ఉపదేశములను దృష్టియందుంచుకొని పవిత్ర ఖుర్ఆన్ బోధనల వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చుటకు, తమ బాధ్యతలను నిర్వర్తించుటకు అనుగ్రహించుగాకా!, (ఆమీన్)

ఈ సమావేశపు రెండవ ఉపన్యాసం గౌ॥ మౌలాన ముహమ్మద్ హమీద్ కౌసర్ గారు నాజిర్ దావత్-ఏ- ఇల్లల్లాహ్ మర్కజీయ ఖాదియాన్ " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర-సత్సంబంధాలు, విశాల దృక్పదం" అనే అంశంపై ఉపన్యసించిరి. వారు ముందుగా అస్సఫ్ అధ్యాయపు 7వ సూక్తిని పఠించిరి. తరువాత తమ ఉపన్యాసమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ క్రింది పద్యముతో ప్రారంభించిరి.

گالیاں سن کے دعا دو پا کے دکھ آرام دو

کبر کی عادت جو دیکھو تم دکھاؤ انکسار

گالیاں سن کر دعا دیتا ہوں اُن لوگوں کو

رحم ہے جوش میں اور غیظ گھٹایا ہم نے

వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్సంబంధాలు, విశాల దృక్పథంకు చెందిన ఎన్నో విశ్వాసభరిత సంఘటనలను వినిపించిరి. వాటిలో నుండి ఒక సంఘటనను మీ ముందు ప్రస్తావించెదము. మిర్జా ఇమామొద్దీన్, నిజామొద్దీన్ ఇరువురు జనవరి 5, 1900 వ సంవత్సరములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి అనుచరులకు ఇబ్బందులు కల్గించుటకు మస్జిద్ ముబారక్‌కు వెళ్ళవలసిన క్రింది భాగపు దారిలో ఇటుకలతో గోడను నిర్మించి దారిని మూసివేసిరి. ఫలితముగా ఆ దారికి బదులుగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి అనుచరులకు మస్జిద్ ముబారక్‌కు వెళ్ళుటకు ఒక అపరిశుభ్రమైన, గుంతలతో కాలి నడకన వెళ్ళు మరొక దారిని ఎంచుకోవలసి వచ్చింది. ఈ దారిని మూసివేయకుమని, అలా చేసినచో నా అతిథులకు ఇబ్బంది కల్గుతుందని, ఒకవేళ మీరు కోరుకున్నచో ఇందుకు బదులుగా మరొక చోట మీరు స్థలమును తీసుకోగలరని సున్నితముగా నచ్చజెప్పుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొందరు అనుచరులను మిర్జా ఇమామొద్దీన్ వద్దకు పంపిరి. ఈ విషయం విన్న వెంటనే మిర్జా ఇమామొద్దీన్ కోపంతో మండిపోయి ఇలా ప్రశ్నించెను, అతడే (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) స్వయముగా ఎందుకు రాలేదు. మీరు ఎవరో నాకు తెలియదు. మరల హేళన చేస్తూ ఇట్లనెను. సువార్త వాణి అందిన నాటి నుండి అతనికి ఏమైందో అర్థం కావడం లేదు.

మరల వారు (అ) గుర్దాస్‌పూర్ జిల్లా డిప్టి కమీష్నర్ వద్దకు బృందంను పంపి తమ సమస్యలను పరిష్కరించాలని కోరిరి. కాని డి.సి వ్యవహారము కూడ వ్యతిరేక దిశలో కనిపించెను. ఈ సమస్యలకు పరిష్కారము చూపు దారులన్ని మూసుకపోయాక, తమరు జిల్లా న్యాయస్థానములో తమ సమస్యల పరిష్కారానికి వ్యాజ్యము వేసిరి. చివరికి ఆగష్టు 12, 1901న ఈ వ్యాజ్యపు తీర్మాణం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అనుకూలముగా వెలువడింది. జిల్లా న్యాయమూర్తి గారు మిర్జా ఇమామొద్దీన్‌పై వ్యాజ్యపు ఖర్చులే గాకుండా 100 రూపాయల జరిమాన విధించారు.

ఖర్చులు చెల్లించనందున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి న్యాయవాది హుజూర్ (అ) తెలియకుండానే వారిని శిక్షించుటకు మరల వ్యాజ్యమును అప్పీలు చేసెను. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గుర్దాస్‌పూర్‌లోనే ఉండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖాదియాన్‌లో లేని సమయంలో ఇద్దరు ప్రభుత్వ అధికారులు ఖాదియాన్ వచ్చిరి. వ్యాజ్యము కొనసాగుచున్న సమయంలోనే మిర్జా ఇమామొద్దీన్ మరణించెను. కాని మిర్జా నిజామొద్దీన్ ప్రాణాలతోనే ఉన్నా కూడ ఖర్చులు, జరిమాన చెల్లించలేని స్థితిలో ఉండెను. అందుకోసం అతడు వెంటనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో నగదు మాఫి చేయమని అర్జించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఈ విషయం తెలియగానే ఇలా అయినచో ఆవేదనతో రాత్రి వేళ నాకు నిద్రపట్టదని, ఆ వెంటనే వారు (అ) ఒక వ్యక్తిని ఖాదియాన్ పంపించి నేను నగదును మాఫి చేశాను అనే సందేశమును అందించిరి. అంతేగాకా ఈ విషయం నాకు తెలియకుండా జరిగినందున మన్నించమని కూడ తెలియపర్చిరి.

వారు (అ) తమ స్థితిగతులను గూర్చి వివరిస్తూ ఇలా తెల్పిరి: ఏ వ్యక్తి అయినా నన్ను వేలసార్లు దజ్జాల్, కజ్జాబ్ (మాయగాడు, మోసగాడు) అని పిలిచిన, నా వ్యతిరేకతలో అన్ని రకాల మార్గాలను అనుసరించినను ఒకవేళ అతడు నాతో సంధి చేసుకొనుటకు సిద్ధముగా ఉన్నచో అతడు నాతో ఏ విధముగా ప్రవర్తించదు అనే ఆలోచనయే నా హృదయంలో రాకుండా, రాదు కూడ నేను అతనితో సంధి చేసుకుంటానని దేవుని సాక్షిగా తెల్పుచున్నాను.

ఈ జల్సాకు చెందిన మూడవ మరియు చివరి ఉపన్యాసం గౌ॥ మౌలాన సుల్తాన్ అహ్మద్ జఫర్, నాజిం ఇర్షాద్ వఖ్ఫే జదీద్ ఖాదియాన్ గారు " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యత, హెచ్చరికలు, శుభ సూచికలతో కూడిన భవిష్యవాణులను అనుసరించి" అనే అంశంపై ఉపన్యసించిరి. వీరు ముందుగా అన్ఆమ్ అధ్యాపు 49, 50వ సూక్తులను పఠించి, ఆ తరువాత జిన్ అధ్యాయపు 27,28వ సూక్తులను కూడ పఠించిరి. వీటిలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మేము ప్రవక్తలను కేవలం శుభవార్తలందించుటకు, హెచ్చరికలు చేయువారిగా పంపుదుము.

కనుక విశ్వసించి, తమని దిద్దుకొనిన వారికి ఎట్టి భయముండదు. వారు దుఃఖించరు.

మా సూక్తులను నిరాకరించు వారికి, వారు చేసిన దుష్కర్మల ఫలితముగా తప్పక శిక్ష బంధించును. (అన్ఆమ్ 49-50)

అతడు రహస్యము నెరుగువాడు. కనుక అతడు తమ రహస్యముపై ఎవడిని జయించనివ్వడు, (కేవలం) తమకు ప్రీతి పాత్రుడైన ప్రవక్తకు తప్ప. కనుక అతనిని కాపాడుచూ అతనికి ముందు వెనుక నిశ్చయముగా అతడు (దేవుడు) నడుచును. (జిన్, 27-28)

అల్లాహ్ తాలా నుండి వచ్చే సందేశహరులకు, ప్రవక్తలకు అనేకమైన గోప్య విషయాలు అందించబడుతాయి. వాటిలో హెచ్చరికలతో కూడిన, శుభవార్తలనిచ్చు భవిష్యవాణులు కూడ ఉండును. ఆయా ప్రవక్తలను విశ్వసించి , తమను చక్కదిద్దుకొను వారిని వారి జీవితంలోని అన్ని రకాల భయాందోళనల నుండి బాధల నుండి కాపడును. ఆయా ప్రవక్తలను విశ్వసించని వారు దురాచారాలు, దుర్మార్గాలలో పడి ఉందురు, వారు తప్పకుండా శిక్షించ బడుదురు.

మరల వారు తమ ఉపన్యాసంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శుభవార్తలతో కూడిన విశ్వాసభరితమైన ఎన్నో భవిష్యవాణులను గూర్చి ఉపన్యసించిరి. మరల ఇట్లనిరి. నేను ఇప్పుడు శుభవార్తతో కూడిన ఒక భవిష్యవాణిని గూర్చి మీ ముందు చర్చించెదను. దాని ప్రభావం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలం నుండి నేటి వరకు ఎంతో విశిష్టతతో, వైభవముతో పూర్తి అగుచున్నది. అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఒక శుభవార్తను అందిస్తూ ఇట్లు తెల్పెను. **"నేను నీ ప్రచారమును భూమి అంచుల వరకు చేర్చెదను"** .

ఈ సువార్తవాణి 1898వ సంవత్సరానికి చెందినది. ఆ కాలంలో వారిని విశ్వసించేవారి సంఖ్య 10 వేల వరకు చేరుకుంది. అలాంటి పరిస్థితులలో ఈ సువార్త వాణి ఒక అద్భుత భవిశ్యవాణిగా నిలుస్తుంది. ఎందుకనగా నేడు అల్లాహ్ తాలా కృప వలన అహ్మదియ్య జమాఅత్ 210 దేశాలలో విస్తరించింది. ఈ తరుణంలో సభ్యుల సంఖ్య వేల నుండి లక్షలు, లక్షల నుండి కోట్లకు చేరుకుంది.

అల్లాహ్ తాలా తన వాగ్దానము "నేను నీ ప్రచారమును భూమి నలు అంచుల వరకు చేర్చెదను " ప్రకారం జమాఅత్ ప్రచారం కోసం అనేక రకాల సాధనాలను, మాధ్యమాలను ఏర్పాటు చేసినాడు. ఉదా॥ నేడు అహ్మదియ్య ఖలీఫాల ఆధ్వర్యంలో అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాంను ప్రపంచ నలుమూలలలో వ్యాపింపజేయుటకు ప్రపంచములో కొన్ని వేల ప్రచార స్థావరాలను ఏర్పాటు చేయడమైనది. కొన్ని వేల మంది జీవిత సమర్పితులతో కూడిన ముబల్లిఘ్ మరియు ముఅల్లిమ్‌ల బృందాలు జమాఅత్ ప్రచారంను వ్యాపింప జేయుటకు రాత్రింబవళ్ళు కృషి చేస్తున్నారు. ప్రపంచంలోని అనేక దేశాలలో వివిధ భాషలలో లెటరేచర్స్ ప్రచురించుటకు అధునాతనమైన ప్రచురణ యంత్రాలను ఏర్పాటు చేయడమైనది. నేటి వరకు 75 భాషలలో పవిత్ర ఖుర్ఆన్ అనువాదంలు ప్రచురించబడ్డాయి. వీటన్నింటిని మించి ముస్లిం టెలివిజన్ ఆఫ్ అహ్మదియ్యను స్థాపించడం జరిగింది. దీని మూడు చానల్‌లు 24 గంటల పాటు ప్రపంచము మొత్తం ఈ విధముగా నినాదించుచున్నాయి.

اِسمعوا صوت السّمآء جآء المسیح جآء المسیح

نیز بشنو اَز زمیں آمد اِمام کامگار

ఈ ఉపన్యాసం తరువాత ఇద్దరు రాజకీయ నాయకులు సంక్షిప్తముగా ఉపన్యసించిరి. వారి తరువాత ఖర్గ్‌జిస్తాన్ నుండి విచ్చేసిన ఒక అహ్మదియ్య మిత్రడు సభికులందరిని ప్రభావితం చేసిన ఎంతో విశ్వాసభరిత విషయమును తెలియజేసిరి.

**(1). అవినాష్ రాయే ఖన్నా (మాజి పార్లమెంట్ సభ్యులు).**

భారతీయ జనతా పార్టీ ఉప అధ్యక్షులు, మాజి పార్లమెంట్ సభ్యులు అవినాష్ రాయ్ ఖన్నా గారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఇలా తెల్పిరి.: జమాఅత్ అహ్మదియ్య ఆధ్యాత్మిక ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారిని లండన్‌లో కలుసుకునే అవకాశం లభించినందున నాకు నేను అదృష్టవంతునిగా భావించు కొనుచున్నాను. వారితో కాఫి త్రాగే అవకాశం కూడ లభించింది. నేను ఉన్నటువంటి హోషియార్‌పూర్‌కు జమాఅత్‌కు చాలా అవినాభావ సంబంధాలు గలవు. హుజూర్ అక్కడికి కూడ సందర్శించుటకు వచ్చిరి. హుజూర్ చాలా దగ్గరి నుండి చూడడం, వారిని కలుసుకోవడం నిజంగా గర్వించదగిన విషయం. 2018వ సం॥ ప్రారంభం కాబోవుచున్నది. ఈ సందర్భముగా నేను నా తరుపున, మా పార్టీ తరుపున భారతదేశం తరుపున మీ అందరికి శుభాకాంక్షలు తెల్పుచున్నాను. ఈ సందర్భముగా అల్లాహ్‌తో చేయు దుఆ ఏమనగా, ఏ శాంతి, సామరస్యపు లక్ష్యంతో హుజూర్ గారు ముందుకు నడుస్తున్నారో ఈ 2018లో శాంతి, సామరస్యములకు మిక్కిలి పటిష్టత చేకూరుగాకా!, మరియు ప్రపంచం మొత్తం శాంతి స్థాపన జరుగుగాకా!. (ఆమీన్). జమాఅత్ 210 దేశాలలో వ్యాప్తి చెందింది. అహ్మదీయులు ఏ దేశంలో ఉన్నా, ఆ దేశ ప్రగతికి, శాంతి, భద్రతలకు, సామరస్యములకు పాల్పడుతుంటారు. ఈ దృక్పథం కల్గినందుకు కూడ మీ అందరికి మరొకసారి అభినందనలు తెల్పుచున్నాను.

**(2). సిక్ పాల్ సింగ్ కీరి. (పంజాబ్ అసెంబ్లీ ప్రతిపక్ష సభ్యుడు).**

నేడు మనమందరం అహ్మదియ్య జమాఅత్ యొక్క 123వ వార్షిక బహిరంగ సభలో పాల్గొన్నాము. అహ్మదియ్య జమాఅత్ ఏ వేదిక నుండి ఇంత విస్తృత స్థాయిలో సోదరభావం, శాంతి సామరస్యములతో కూడిన సందేశాన్ని చాటిచెప్పుచున్నదో ఆ వేదికపై కొన్ని పదాలు పలుకే అవకాశం లభించడను నేను నిజంగా గర్వముగా భావిస్తున్నాను. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారు ఈ పంజాబ్ ప్రాంతం నుండియే శాంతి, సామరస్యపు సందేశాన్ని ప్రారంభించిరి. అహ్మదియ్య జమాఅత్ ప్రపంచంలో గల 210 దేశాలలో వ్యాపించినందున మరియు ప్రపంచమంతట శాంతి సామరస్యములతో కూడిన సందేశాన్ని వ్యాపింప జేస్తున్నందున ఈ శుభ సందర్భమును పురష్కరించుకొని లండన్‌లో ఉన్నటు వంటి జమాఅత్ ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారికి నేను హృదయపూర్వకముగా అభినందనలు తెల్పుచున్నాను. ముందుగా మనం మానవులం, ఆ తరువాతయే హైందవులు, సిక్కులు, ముస్లింలు. ప్రపంచపు సుదూర దేశాల నుండి ఈ జల్సాలో పాల్గొనుటకు వచ్చిన అతిథులందరికి నేను సాదరంగా ఆహ్వానం పలుకుచున్నాను.

**(3) ఆర్తురాజ్ గేయిన్ బాయూ గారు ఖర్గ్‌జిస్తాన్ నుండి.**

ఖర్గ్‌జిస్తాన్ నుండి వచ్చిన ఒక అహ్మది మిత్రులు ఆర్తురాజ్ గేయిన్ బాయూ గారు తమ అభిప్రాయాలను వారి భాషలో తెలియజేసారు. వారి అభిప్రాయాలను గౌ॥ తాహిర్ అహ్మద్ తారిఖ్ గారు నాయబ్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజీయ ఉర్దూలో అనువదించి వినిపించిరి. వారిట్లు తెల్పిరి: ఈ దీనుడు తన నుండి, ఖర్గ్‌జిస్తాన్ జమాఅత్ నుండి మీ అందరికి అస్సలాము అలైకుం బహుమానంను బహుకరిస్తున్నాడు. 2009వ సం॥లో నాకు అహ్మదియ్య జమాఅత్‌ను స్వీకరించు భాగ్యము లభించినది. వర్తమాన ఇమాంను, అహ్మదియ్యత్‌ను అనగా స్వచ్ఛమై ఇస్లాంను స్వీకరించే భాగ్యమును అల్లాహ్ తాలా నాకు కల్పించినందున నేను చాలా అదృష్టవంతునిగా భావించు కొనుచున్నాను. ఖర్గ్‌జిస్తాన్ జమాఅత్ నుండి ఈ సంవత్సరం ఆరుగురు సభ్యులతో కూడిన ఒక బృందం జల్సా సాలాన ఖాదియాన్‌లో పాల్గొని, జల్సా శుభముల నుండి ప్రయోజనం పొందుతుంది. వర్తమాన ఇమాం గారి శుభ ప్రదమైన నగరం ఖాదియాన్ సందర్శన జమాఅత్ సభ్యుల విశ్వాసం, నమ్మకంల పటిష్టతకు దోహద పడుచున్నాయి.

1991 వరకు ఖర్గ్‌జిస్తాన్ సోవియట్ యూనియన్‌లోని ఒక భూభాగంగానే ఉండేది. అనగా రష్యా రాజ్యాలాలోని ఒక రాజ్యంగా లెక్కించబడేది. సోవియట్ యూనియన్ అంతమొందిన తరువాత ఖర్గ్‌జిస్తాన్ ఒక స్వతంత్ర దేశముగా వెలుగులోకి వచ్చింది. ఈ దేశంలో 1996 నుండి అహ్మదియ్య జమాఅత్ స్థాపన ప్రారంభమైనది. ఖర్గ్‌జిస్తాన్‌లో జమాఅత్‌ను స్థాపించి నేటికి 21వ సం॥ పూర్తి చేసుకుంది. (అల్ హందులిల్లాహ్).

**(రాబోవు సంచికలో)**

( 12 వ పేజీ తరువాత చదువుము)

ఇన్ని హక్కులను కల్పించినా కూడ ఇస్లాం స్థాపకులపై మరియు ఇస్లాం ధర్మముపై వ్రేలు ఎత్తి చూపించే కొందరు, స్త్రీల హక్కులను ఇస్లాం ధర్మము హరించివేస్తుందని నిందలు వేస్తున్నారు. మరియు నేడు కొన్ని తీవ్రవాద సంస్థలను అడ్డముగా పెట్టుకొని , నామమాత్రపు సమానత్వము అనే పేరుతో పలు జాతీయ కార్యాలయాలలో ఇస్లామీయ ముసుగు విధానమును అంతమొందించుటకు ప్రయత్నించడమే గాకుండా, ఈ విషయంలో విశాల హృదయమును ప్రదర్శిస్తున్నట్లు నటిస్తూ, ఏ ముస్లిం మహిళ ఇకపై దేశ చట్టము ప్రకారము ఇస్లామీయ ముసుగును పాటించకూడదనే ఒక చట్టమును కొన్ని దేశాలు రూపొందించాయి. ఇందుకు గల కారణము, వారు తమ ఇంటి రాణిని వీధి అలంకరణగా చేసిన విధముగా, ముస్లిం మహిళలను కూడ ఈ పాపములో భాగస్వామ్యము చేయాలని, తద్వారా ముస్లిం స్త్రీల గౌరవ మర్యాదలు, వారి ఉన్నత స్థాయి, వైభవము, స్థానములను వారి మహిళలకు, ప్రపంచ ఇతర ధర్మాల మహిళలకు తెలియకుండా చేయాలన్నది వారి లక్ష్యముగా చేసుకున్నారు.

కాని వాస్తవమేమనగా, ఇస్లాం ధర్మము మాత్రమే మహిళలకు వారి శక్తి, సహజత్వంను అనుసరించి వారికి అన్ని రకాల హక్కులను కల్పించిన ఏకైక ధర్మము. ముసుగు అనేది మహిళల హక్కు, ఈ రోజు వారిని వారి హక్కు నుండి దూరం చేయుటకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు ప్రపంచ వ్యాప్తముగా కుట్రలు జరుగుచున్నవి. అందుకే మన ప్రస్తుత ఇమామ్ సయద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ 5వ ఉత్తరాధికారి గారు, ఈ విషయంలో జమాఅత్ సభ్యులను పలు మార్లు మేలుకొల్పుచూ వచ్చారు, నేటికి వస్తున్నారు. అంతేగాకా తమ ప్రజ్ఞావంతమైన ప్రసంగాల ద్వారా, ఉపన్యాసాల ద్వారా అహ్మదీయ ముస్లిం మహిళలను, యువతులను బాలికలను నిరాశకు గురి కాకుండా ఉండుటకు, ఇస్లామీయ సాంప్రదాయమును పాటిస్తూ, ధార్మిక విద్యను ఆర్జిస్తూ, గృహోపకార పనులలో మరియు పలు సేవా కార్యక్రమాలలో ముందుంటు ఒక సానుకూల సందేశమును ప్రపంచము ముందు ప్రవేశపెట్టాలని హితవు పలుకుచున్నారు.

**బాలల కోసం సంపూర్ణ దయామయుడు:**

బాల్యదశ అనేది అజ్ఞానము మరియు అవివేక దశ అనబడుతుంది. ఈ దశలో పిల్లలు, పెద్దల కరుణా, కటాక్షాలపై ఆధారపడి ఉంటారు. పిల్లలు తమను దగ్గరకు చేర్చుకున్నవారినే తమ ఉపకారులుగా భావిస్తుంటారు. శిక్షణ అనేది సరైన సమయంలో సన్నిహిత్యం, ప్రేమాభిమానాలపై ఆధారపడి ఉండును. చీదరింపులు, చివాట్లతో సరైన శిక్షణను ఇవ్వలేము. అందువలనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత కాలమంతయు పిల్లలను తమ సంరక్షణలో ఉంచుకునేవారు. వారి ఆటలపై కూడ ప్రత్యేక శ్రద్ధను కనబర్చేవారు. ఆ విధముగా తమ కుమారులు, కుమార్తెలు మనుమళ్ళుతోనే గాకుండా ఇతర పిల్లలతో కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ ప్రేమను ప్రదర్శించిరి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ షద్దాద్ తన తండ్రిని అనుకరిస్తూ ఇలా ఉల్లేఖించిరి: ఒకసారి తమరు (స) నమాజ్‌లో హజ్రత్ హసన్ (ర) లేదా హజ్రత్ హుస్సేన్ (ర) ను వెంట తీసుకవచ్చిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చేయిస్తూ సుదీర్ఘ సజ్దా చేసిరి. హజ్రత్ షద్దాద్ ఇలా తెల్పిరి: నేను తల ఎత్తి చూడగా ఆ బాలుడు హుజూర్ (స) వీపుపై కూర్చొని ఉన్నాడు. ఫలితముగా హుజూర్ (స) సజ్దాలోనే ఉన్నాడు. కావున నేను కూడ సజ్దాలోకి వెళ్లాను. నమాజ్ పూర్తి అయిన తరువాత అనుచరులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను నమాజ్ చదివిస్తున్నప్పుడు మీరు చాలా సుదీర్ఘమైన సజ్దా చేయించారు ఏదైన ప్రత్యేకత జరిగిందా? లేకా మీపై దైవవాణి అవతరించి ఉండవచ్చునని భావించుకుంటిమి అని అని హుజూర్ (స)తో విన్నవించుకోగా, అలాంటిది ఏమి లేదు, నా మనుమడు నా వీపుపై కూర్చొని ఉన్నాడు, అబ్బాయి వీపుపై ఉండగానే నేను సజ్దాలో నుండి లేవడం సబబుగా భావించలేదని సమాధానమిచ్చిరి.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, హదీస్ సంఖ్య 16033)

తమ కుమారుడు హజ్రత్ ఇబ్రాహీ అలైహిస్సలాం మరణించినప్పుడు తమరు చాలా దు:ఖములో ఉండిరి. తమరి కళ్ళ నుండి కన్నీరు కారుచుండెను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (ర) ఆశ్చర్యంతో హుజూరు మీరు కూడ రోదించుచున్నారా? అని అడిగగా; అప్పుడు వారు ఓ ఔఫ్ కుమారుడా! ఇతడు ఒక కరుణాప్రపూర్ణుడు. నిస్సందేహముగా కన్నీరు కారుచున్నది. హృదయము బాధకరముగా ఉన్నది కాని బాధకరమైన పరిస్థితులలో కూడ అల్లాహ్ ఇష్టాను సారమునే మనము కూడ నడుచుకోవలెను. మరల వారు (స) ఇలా ఉపదేశించిరి: ఓ ఇబ్రాహిం, మేము నీ ఎడబాటు వలన దు:ఖించు చున్నాము.

**(బుఖారి షరీఫ్, )**

ఈ పరిస్థితులను చూసి హజ్రత్ అనస్ (ర) ఇలా పేర్కొనెను. తమ కుటుంబము పట్ల అమితమైన ప్రేమను చూపుటలో హుజూర్ (స) తప్ప మరేవరిని నేను చూడలేదు.

**(ముస్లిం హదీస్ సంఖ్య 2316)**

ఒకసారి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక యూదుల బాలుడు మరణదశకు చేరుకోగా అతడిని పరామర్శించుటకు వెళ్ళిరి. అతడి మరణవేదనను చూసి కరుణామయుడైన ప్రవక్త (స) కలిమను చదవమని సూచించెను. తండ్రి సమ్మతితో అతడు కలిమను పఠించెను. అప్పుడు హుజూర్ (స) అతని నరకాగ్ని నుండి సురక్షితముగా బయటపడుటను గురించి శుభవార్తనిచ్చిరి.

**(బుఖారి).**

ఆ విధముగా ఆ ఇరు లోకముల దయాసాగరుడు తన సిఫారిస్సు హక్కుతో అతనిని అనుగ్రహింపజేసినాడు.

హుజూర్ సల్లల్లాహు అలైహి వస్లలం తమ గృహము నుండి బయటికి వచ్చునప్పుడు పిల్లలు తమరిని చూసి వారి (స) వద్దకు పరుగెత్తుకెళ్ళేవారు. హుజూర్ (స)ఆ పిల్లలను తమ ప్రయాణ సాధనంపై కూర్చోబెట్టుకునేవారు. ఒకసారి గ్రామానికి చెందిన ఒక మూర్ఖుడు, హుజూర్ (స) పిల్లలను ప్రేమించడంను చూసి హుజూర్ నాకు ఇంత మంది పిల్లలు ఉన్నా కూడ నేను ఏనాడు వారిని ఇంతగా ప్రేమించలేదు అని తెలుపగా, అందుకు హుజూర్ (స) దేవుడు నీ హృదయం నుండి కటాక్షగుణంను తీసుకున్నచో నేను ఏమి చేయగలను అని సమాధానం ఇచ్చిరి. మరల హుజూర్ గారు ఇలా అనిరి. దయ చూపని వారిపై అల్లాహ్ కూడ దయ చూపడు.

హుజూర్ సల్లల్లాహు అలైహి వస్లలం పిల్లలను చాలా ప్రేమించేవారు. వారితో ఎంతో జాగ్రత్తగా, సున్నితముగా వ్యవహరించేవారు. పిల్లల దగ్గర నుండి వెళ్ళేవారు. పిల్లలను చూసినప్పుడు వారికి సలాంలు చేసేవారు. హజ్రత్ అనస్ (ర) ఇలా తెల్పిరి: కొందరు పిల్లలు ఆడుచుండగా హుజూర్ (స) వారి వద్ద నుండి వెళ్ళుచు పిల్లల కన్న ముందే వారు (స) సలాం చేశారు.

హజ్రత్ అనస్ (ర) ఇలా తెల్పుచుండె వారు: నైతిక లక్షణాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మానవులందరి కంటే ఆధిక్యములో ఉన్నారు. ఒకరోజు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను ఏదో పనికి పంపినారు. అందుకు నేను అల్లాహ్ ప్రమాణముగా వెళ్ళనని స్పష్టముగా చెప్పాను. వాస్తవమునకు నా హృదయంలో హుజూర్ గారు ఆదేశించిన పనిని చేసి రావలెనని ఉండెను. మరల వారు ఇలా తెల్పిరి: నేను ఇంటి నుండి బయటకు వచ్చాను. ( హుజూర్ గారి పని చేయుటకు వెళ్ళుచుంటిని) కాని దారిలో కొందరు పిల్లలు ఆడుకుంటున్నారు. వారిని చూసి నేను కూడ ఆడుకోవడం మొదలు పెట్టాను. హఠాత్తుగా అక్కడికి హుజూర్ గారు వచ్చిరి. నా మెడను వెనుక నుండి పట్టుకొనిరి. నేను వెనుకకు తిరిగి చూడగా హుజూర్ (స) నవ్వుతూ నేను చెప్పిన పనిచోటుకు వెళ్ళి రాకూడదూ? అని ప్రేమతో అడుగగా, హుజూర్ నేను వెళ్లివచ్చెదనని సమాధానం ఇచ్చితిని.

(సునన్ అబూదావూద్ కితాబుల్ అదబ్ హదీస్ సంఖ్య)

**(రాబోవు సంచికలో)**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ਖ਼ਾਦਿਯਾਨ
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 01 MAR 2018 Issue No. 9

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జగత్తు దయానుసాగరుడి స్థానములో.

(మహిళలతో, బాలలతో, బానిసలతో మరియు జంతువులతో సత్ప్రవర్తన దర్పణములో)

(వ్యాస కర్త: ఇబ్రాహీం సర్వర్ మురబ్బి సిల్‌సిలా, ఖాదియాన్. అనువాదం : ముహమ్మద్ అక్బర్ తమ్మడపల్లి)

**(గత సంచిక తరువాయి భాగం)**

తమరి జీవితపు తుది హజ్ యొక్క వీడ్కోలు సందర్భముగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ధర్మమునకు ఆదేశించిన అమూల్యమైన విషయంలో ఒకటి స్త్రీలతో ఉత్తమ రీతిలో వ్యవహరించుటను గూర్చి గలదు.

తమరు (స) కరుణామయ ఆకృతి దాల్చిన మహానుభావులనే నిదర్శనం సూర్యుడి వలే ప్రకాశిస్తుంది. తమరు (స) ఆత్మ రక్షణ కోసం చేసిన యుద్ధాలలో కూడ స్త్రీలకు మరియు పిల్లలకు ఎలాంటి నష్టమును కల్గించరాదని ఇతరులను ఎవరిని హత్య చేయకూడదని హెచ్చరించేవారు. తమరు ముస్లిం సైన్యమును పంపించే సమయంలో ఈ విషయమును గురించి ప్రత్యేక బోధన చేసేవారు. అదే విధముగా పంటలకు, వృక్షాలకు ఎలాంటి హాని తలపెట్టకూడదని ఉపదేశించేవారు. దీని ద్వార తమరి కరుణామయ వలయము సకల చరాచర జీవరాశులన్నింటిపై ఆవహించి ఉన్నదనే విషయం ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది.

ఆనాడు హుజూర్ (స) స్త్రీలకు కల్పించిన హక్కులు, గౌరవ మర్యాదలు, పరిస్థితులను చిత్రీకరిస్తూ హజ్రత్ నవాబ్ ముబారక భేగం సాహెబా వ్రాసిన ఒక పద్యములో ఆ కరుణాకృతి దాల్చిన మహానుభావుడిపై శాంతి మరియు అనుగ్రహములు పంపుమని హితబోధ చేస్తూ ఈ విధముగా వ్రాసిరి.

**ఆ జగత్తు కరుణామయుడు వచ్చెను – నీకు సహాయకుడిగా నిలిచెను.**
**నీవు కూడ మనిషివనే గుర్తింపునిచ్చెను – నీ సర్వ హక్కులు నీకు కల్పించెను.**
**ఈ హింసల నుండి విడిపించెను– ఈ హింసల నుండి విడిపించెను.**
**ఆ మహోపకారిపై శాంతిని పంపుము– నీవు రోజుకు వంద సార్లు పంపుము.**
**హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా – ప్రవక్తల నాయకుడు.**

వారి (స) కరుణ మరియు మర్యాదలను కేవలం తమ సతీమణులకే పరిమితం చేయకుండా సమస్త స్త్రీ జాతితో ఉత్తమముగా వ్యవహరించవలెనని వారు (స) తన సమాజీకులకు ఆదేశించారు. తమరు యువతుల హక్కులను కాపాడడమే గాకుండా, వారి శిక్షణకై మరియు వారి శ్రేయస్సు కొరకు ఖర్చు చేయమని హితబోధ చేశారు. అంతేగాకుండా వారు (స) అమ్మాయిలకు జీవించే హక్కులను కల్పిస్తూ, వారే ఉనికికి శుభమని మరియు మేలుకు మూల కారణమని, వారి పర్యవేక్షణ మరియు వారి క్రమ శిక్షణ స్వర్గమును ప్రవేశించుటకు కారణమగునని కూడ తెలిపారు. తల్లి పాదాల క్రింద స్వర్గం ఉన్నదని తమ సమాజమునకు వారు తెల్పి, మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్త్రీ జాతికి మరొక మహోపకారం చేసినారు. అనగా తల్లికి సేవ చేయుటను స్వర్గము పొందుటకు మార్గమని సూచించిరి. అదే విధముగా భార్యతో ఉత్తమముగా వ్యవహరించు ప్రాముఖ్యతను గూర్చి తెల్పుచూ వారు (స) ఇట్లనిరి: దేవుని ప్రీతి కొరకు భార్య నోటిలో ఒక ముద్ద అన్నము పెట్టడము కూడ పుణ్యముగానే పరిగణించబడుతుందని పేర్కొనిరి. అనగా తమరు (స) స్త్రీని అవమానముల నుండి నిందల నుండి కాపాడుతూ, వారికి కీర్తిని గౌరవమును కల్పించి కిరీటమును ధరింపజేసిరి. తల్లి, కూతురు, అత్త, కోడలు, భార్య వంటి తదితర రూపాలలో మహిళల హక్కులను వారికి కల్పించారు. వారి వైభవమును, మర్యాదలను ఎల్లప్పుడు దృష్టి యందుంచుకోవాలని మరల ఆదేశించిరి.

మొత్తానికి ఇస్లాం ధర్మము మరియు ఇస్లాం ధర్మ స్థాపకులు మహిళల హక్కులన్నింటిని వారికి ఇప్పించిరి. వారికి విద్యను అభ్యసించే హక్కును, వివాహమునకు ముందు తనకు కాబోయే భర్తను చూసి ఇష్టతను, అయిష్టతను వ్యక్తపర్చే హక్కును, ఆపై తండ్రికి సంరక్షణ హక్కు ఉన్నప్పటికి వివాహ విషయంలో యువతుల అంగీకారమునకు ప్రాముఖ్యతను కల్పించారు. అంతేగాకా స్త్రీల హక్కులను ఎవరు కూడ హరించి వేయరాదని, ప్రకటన పూర్వకముగా వివాహం చేసుకోవలెనని, వారి పరిరక్షణకై వెంటనే మెహర్ చెల్లించడం ఆవశ్యకమని ఆదేశించారు. అంతేగాకా భార్య ఖర్చులన్నింటిని భరించడం భర్త భాధ్యతని తెల్పినారు. అదే విధముగా స్త్రీలు సంపాదించే ధనముపై, వారి ఆదాయముపై వారికే హక్కు ఉంటుందని, ఒకవేళ ఆ మహిళ ఇంటి ఖర్చులు చెల్లిస్తున్నచో దానిని తన సంతోషంగా భావించాలని సూచించిరి. వితంతు మహిళలకు స్వయముగా తమ భర్తను ఎంపిక చేసుకొను హక్కును కూడ కల్పించిరి. కుటుంబ కలహాల దృష్ట్య ఆయా సమస్యలను ఖజా వరకు తీసుకవెళ్ళే హక్కును కూడ భార్యలకు (మహిళలకు) కల్పించిరి. భర్త అనవసరముగా కఠినముగా వ్యవహరించినచో ఖులహ్ ద్వారా దాంపత్య జీవితం నుండి వైదొలుగే హక్కును కూడ కల్పించిరి. తల్లి దండ్రులు, భర్త మరియు కుమారుడి ఆస్థిలో వాటా హక్కును కల్పించిరి. అదే విధముగా ఇస్లాం ధర్మం, ధార్మిక సభలలో, సమావేశాలలో భాగస్వామ్యులయ్యే అవకాశమును కల్పించింది. సాక్ష్యమిచ్చు హక్కును, స్త్రీలకు ఇమామత్ చేయు హక్కును కూడ మహిళలకు కల్పించింది. తన ధనముపై, తన సంపదపై కేవలం తనకే హక్కు కల్పించింది. కొన్ని తప్పనిసరి పరిస్థితులలో ముసుగులో కూడ వెసలు బాటుకు అవకాశమును కల్పించింది. దేశ , సమాజిక అంశాలలో జోక్యము చేసుకునే హక్కు మరియు సలహాలు ఇచ్చె హక్కును కూడ ఇస్లాం కల్పించింది. యుద్ధ సమయంలో సైనికుల వెంట పని చేస్తూ, వారికి సేవలు అందించు హక్కును కల్పించింది. అన్ని విధాల ఆరాధనలు (నమాజ్, ఉపవాసములు, విధి దానములు, హజ్ యాత్ర) ఆచరించుటకు మరియు ఆధ్యాత్మికత ఉన్నత స్థాయిలను పెంపొందించుకునే హక్కును కల్పించింది.

మిష్కాత్ కితాబు అన్నికాహ్‌లో ఒక ప్రస్తావన ఇలా గలదు. తమరి (స) ఉత్తమ వ్యవహారము మరియు స్త్రీలకు వారి హక్కులను ఇప్పించి, న్యాయ సమ్మతమైన తీర్పు ఇవ్వడం వలన అనుచరుల (సహాబా రిజ్వానుల్లాహ్ అజ్మయీన్)లో మంచి ఆలోచనలు రావడము మొదలైనవి. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్త్రీలకు తమకు రావాలసిన హక్కులన్నింటిని అడిగే స్వేచ్చను కల్పించారు. ఫలితముగా స్త్రీలు నిర్భయముగా తమ భర్తల నుండి హక్కులు కోరుతూ, చెల్లించని యెడల వారిని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద పిర్యాదు చేసేవారు.

**( 11 వ పేజిలో చదువుము)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz